తేలుద్దామని గుజరాత్, ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుల మధ్య పోలికను గమనిస్తున్నారు. గుజరాత్‌లో సీమెన్స్‌కి, డిజైన్‌టెక్‌కి ఒప్పందం జరిగింది. దాని ప్రకారం 85 శాతం సీమెన్స్ పెట్టుబడి పెడితే మిగిలిన 15 శాతం ప్రభుత్వం పెట్టాలి. 5 సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్ క్లస్టర్లకు కలిపి వారు 15 శాతం కింద ₹17.10కోట్లు పెట్టుబడి పెట్టారు. సీమెన్స్ ఇచ్చిన ₹99.85కోట్లను సీమెన్స్ సీఎస్ఆర్ కింద కాంట్రిబ్యూట్ చేసింది. అది గ్రాంట్-ఇన్-ఎయిడ్ కాదు. ప్రతి కార్పొరేట్ కంపెనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద పెట్టే డబ్బులోనుంచి కాంట్రిబ్యూట్ చేశారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రాంట్-ఇన్-ఎయిడ్ అన్నారు. గ్రాంట్-ఇన్-ఎయిడ్, గ్రాంట్-ఇన్-కైండ్‌కు కొన్ని లెక్కలుంటాయి. నీది 10 నాది 90 మొత్తం కలిపి 100 అన్నీ కలిపి నా జేబులోకంటే ఇదేమి లెక్క? ఆంధ్రప్రదేశ్‌లో 6 క్లస్టర్స్‌కి కలిపి ₹371కోట్లు ఇచ్చారు. టోటల్ ఎస్టిమేట్ కాస్ట్ ఆఫ్ 6 క్లస్టర్స్ ₹3,281కోట్లు. ఒకే రోజు ఒకే విడతగా ₹371కోట్లు విడుదల చేశారు. కనీసం మా ₹371కోట్లు మేము విడుదల చేశాము, మిగిలిన ₹2,951కోట్లు మీరు విడుదల చేశారా, చేస్తారా, ఎప్పుడు చేస్తారని తెలుసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది. మరి ఎందుకు అడగలేదు? గుజరాత్‌లో ప్రాజెక్టు చేశారు కాబట్టి మాది తప్పులేదంటే ఎలా? గుజరాత్, ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుల మధ్య తేడా చాలా స్పష్టంగా ఉంది. ఎవరైనా వచ్చి ఈ అసెంబ్లీ బిల్డింగ్ ₹100కోట్లకు కడతానంటే ప్రభుత్వం ఏమి చేయ్యాలి? ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్, టెండర్లను పిలవాలి. తరవాత పారదర్శకంగా దాన్ని ముందుకు తీసుకెళ్ళాలి. ఇక్కడ సీమెన్స్ కంపెనీ పేరిట ఇచ్చిన బోగస్ అగ్రిమెంట్‌లో చెప్పినదే ఎస్టిమేటెడ్ కాస్ట్. అదే టెక్నికల్ శాంక్షన్. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది చీకటి ఒప్పందం. మిగిలిన 90 శాతంలో ఒక్క రూపాయి కూడా రాబట్టకపోగా ఆయనే సంతకాలు పెట్టి, డబ్బులు రిలీజ్ చేసి, పరుగులు పెట్టించి, ఇప్పుడు చంద్రబాబుకు ఏమి సంబంధమని వాదిస్తున్నారు. చంద్రబాబు నాయుడుగారు ఈ మధ్య ఒక వెహికల్‌లో రాష్ట్రంలో తిరగడం మొదలుపెట్టి గౌరవ ముఖ్యమంత్రిగారిని వాడకూడని భాషలో అనరాని మాటలు అంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ ఆయన గురించి మాట్లాడే భాషను ముఖ్యమంత్రిగారు కాబట్టి తట్టుకుంటున్నారు. అలా తిరుగుతూ సంయమనం కోల్పోయి నన్ను పీకుతారా, 40 ఏళ్ళ నుంచి నన్ను ఏమీ చేయలేకపోయారని మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే సీఐడీ ఆయనను అరెస్ట్ చేసింది.

ఉ.11:40

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారిని సీఐడీ అరెస్టు చేసి వారి వయస్సును దృష్టిలో ఉంచుకుని హెలికాప్టర్ పెట్టి విజయవాడ కోర్టుకి తీసుకువెళతామని చెబితే, నేను హెలికాప్టర్‌లో రాను రోడ్డుమీదే వస్తానని చెప్పారు. ఆయన అక్కడ రోడ్డుపై వస్తుంటే బాలకృష్ణ సినిమాలోలాగా రోడ్డంతా తండోపతండాలుగా జనం వచ్చేసి ఉంటారని, ఆయనను తీసుకెళ్లవద్దని ఆపేస్తారని పెద్ద డ్రామా ఊహించుకున్నారు. ఇది కాకుండా దీనిలో ఇంకొక రహస్యం కూడా ఉంది. ఆయన లెక్క ప్రకారం తెలుగులో ఒక సామెత ఉంది. పెద్ద వంటవాడని పెళ్లికి ఏడు బళ్లు కట్టి తీసుకువస్తే, అతను తోటకూర ఉడకబెట్టడానికి నీళ్లు ఎన్ని పోయాలని అడిగాడట. అలాగే దిల్లీ నుండి సిద్ధార్థ్ లూథ్రా అని ఒక

లాయర్‌ను తీసుకువచ్చారు. ఆయన 10గంటల సేపు వాదించారు. హెలికాప్టర్ వద్దనడానికి రోడ్డు మీద రావడానికి కారణమేమిటంటే దిల్లీ నుండి సిద్ధార్థ్ లూథ్రా వచ్చే వరకూ ఆయన రోడ్డుపై ప్రయాణం చేద్దామనుకున్నారు. ఆయన వచ్చి 10గంటలు వాదించిన తరవాత కోర్టు ఈ కేసులో ఉన్న నిజాలను పరిశీలించి, చంద్రబాబునాయుడుగారికి రిమాండ్ విధించింది. రిమాండ్ టైమ్‌లో వాదోపవాదాలు ఉండవు. కోర్టులో జడ్జి రిమాండ్ రాస్తే వాళ్లు తీసుకెళ్లతారు. ఒక ట్రయల్ జరిగినట్లుగా 10గంటలపాటు ప్రభుత్వ లాయర్లు, చంద్రబాబు నాయుడుగారి లాయర్లు అందరూ వాదిస్తే కేసులో మెరిట్ ఉంది కాబట్టి వారు రిమాండ్ విధించారు. వారు ఆ మహిళా జడ్జిని కూడా ట్రోల్ చేస్తున్నారు. వారికి వ్యవస్థల మీద గౌరవం ఉందా? వారు మనుషులేనా? వారికి అనుకూలంగా తీర్పు వచ్చినప్పుడు పండుగలు చేసుకుని కేకులు కట్ చేసుకుంటారు.

అధ్యక్షా, 1705లో ఔరంగజేబు గురుగోవింద్‌సింగ్ వివాదంలో న్యాయం ఫలించనప్పుడు కత్తులతో పోరాటమే శరణ్యమని అప్పుడు చెబితే ఇప్పుడు సిద్ధార్థ్ లూథ్రా గారు సడన్‌గా ఒక ట్వీట్ చేశారు. కేసు వాదించడానికి అన్ని కోట్లు పెట్టి ఆయనను ఇక్కడకు తీసుకువస్తే నీ కేసులో ఇక్కడ బలమేమీ లేదని ఏమైనా ఉంటే రోడ్లు ఎక్కి పోరాటం చేసుకో అని చెప్పి వెళ్లిపోయారు. సెక్షన్ 164 వాంగ్మూలాలు, ఈ కేసులో జరుగుతున్న వ్యవహారాలు, ఈడీ అరెస్టు చేసిన నిందితులు, జీఎస్టీ చెప్పినది, ఐటి డిపార్టుమెంట్ ఇచ్చిన నోటీసులు గానీ అన్నీ చంద్రబాబునాయుడే మెయిన్ వ్యక్తి, ఇతని వలనే ఇవన్నీ జరిగాయని మనకు అర్థం అయ్యేటట్లు చెబుతున్నాయి. ఇన్ని తప్పులు చేసి కూడా మాదే పైచేయి అని గొప్పగా ప్రచారం చేసుకోవడం చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఒక దుర్మార్గున్ని, ఒక పచ్చి అవినీతిపరుడ్ని ఎల్లో మీడియా ఎంత గొప్పగా చూపిస్తున్నారంటే ఇంక దానికి అడ్డూ అదుపూ లేదు. ఈరోజు ఈ కేసును దేశ వ్యాప్తంగా చూస్తున్నారు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా దర్యాప్తు సంస్థలు కూడా దీనిలో జోక్యం చేసుకున్నాయి. ఎల్లో మీడియా చెప్పినట్లుగా ప్రపంచం మొత్తం ఇటే చూస్తుంది. ఇంత జరుగుతుంటే కూడా ఇంకా రాజకీయ కక్ష ఏదో జరుగుతుందన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు.

అధ్యక్షా, ఈ షెల్ కంపెనీలలో 1,2,3 లేయర్స్‌లో డబ్బులు ఎక్కడెక్కడకి వెళ్లాయో తెలిసింది. ఆ తరవాత 4,5 లేయర్స్ ఉన్నాయి. అవి ఎక్కడకి వెళ్లాయో తెలుసుకోవాలి. దర్యాప్తు కోసం అడుగుతుంటే గతంలో ఎప్పుడూ జరగనిది ఇప్పుడే జరుగుతున్నట్లుగా అదేదో మహా ఘోర అపరాధంలా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యనిర్వహణను మన రాష్ట్ర దర్యాప్తు సంస్థ ఇంకా క్షుణ్ణంగా విచారించడానికి కష్టడీకి అడుగుతున్నది. దర్యాప్తు చేయాలని భావిస్తున్నాను. ఇదొక్కటే కాదు ఇంకా చాలా ఉన్నాయి. చంద్రబాబు అంటేనే ఒక స్కామ్. 1986 ప్రాంతంలో చంద్రబాబునాయుడుగారు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉండగా ఈనాడు ఒక కార్టూన్ వేసింది. ఆయన వందల్లో, వేలల్లో తీసుకోరు. కనీసం 10లక్షలైనా లంచం ఉండాలని ఈనాడులోనే వేసింది. కావాలంటే తమరు లైబ్రరీ నుండి తెప్పించవచ్చు. టీడీపీలో ఈయన గురించి తెలుసు.

అధ్యక్షా, ఈ కేసు ప్రారంభమైన దగ్గర నుండి పాత్రధారులను అరెస్టు చేస్తే సూత్రధారులను అరెస్టు చేయవద్దా? సినిమా ఫ్లాప్ అయితే హీరో ఒక్కరిదే బాధ్యత కాదు కదా! డైరెక్టర్ ఏమవుతారు. ఈయనే కదా స్క్రీన్‌ప్లే, దర్శకత్వం. ఈరోజు ఇప్పుడు జరుగుతున్న దర్యాప్తు కన్నా లోతుగా దర్యాప్తు చేయాలని కోరుతున్నాను. 2,30,000మందికి ఇంత ఖర్చు చేసి ట్రైనింగ్ ఇస్తే మీకు కనపడడంలేదా అని బయట అంటున్నారు. చిత్రం ఏమిటంటే వారు అధికారంలో ఉన్న నాలుగు సంవత్సరాలలో సుమారు ₹700కోట్లు పైచిలుకు స్కిల్ డెవలప్‌మెంట్‌కు ఖర్చు చేశారు. అందులో మనం మాట్లాడుతున్నది ఈ ₹370కోట్ల గురించే. మిగతా ₹330కోట్ల పైచిలుకు మిగతా సంవత్సరాలలో విడుదలైన వాటి నుంచి కుర్చీలకు, బెంచీలకు, ఎక్విప్‌మెంట్‌కు, వచ్చిన వారికి భోజనాలకు ఖర్చు చేశారు.

అధ్యక్షా, తాపీమేస్త్రీలకు, పెయింటర్స్‌కు, ఎలక్ట్రీషియన్లకు వారు స్కిల్ నేర్పించారు. మనం ఏమి చేయాలి? ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు స్కిల్ అంటే ఏమిటో దాని డెవలప్‌మెంట్ అంటే ఏమిటో నిజలైన అర్థం చెప్పి ప్రతి పాలిటెక్నిక్ కాలేజీ నుంచి అన్నింటిలోనూ స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి పారదర్శకమైన మోడల్‌ను, మాడ్యూల్‌ను తీసుకువచ్చి నడిపిస్తున్నారు. అప్పటి ఖర్చుకి ఇప్పటి ఖర్చుకి చూస్తే తేడా తెలుస్తుంది.

అధ్యక్షా, బయట తెలుగుదేశం పార్టీ వారికి పండుగలా ఉంది. వారికి అధికారం వచ్చేసిందంట? దిల్లీ నుండి ఒక వకీలు సాబ్, ఇక్కడ లోకల్‌గా ఒక వకీలు సాబ్. ఈయనను అరెస్టు చేశారని ఆయన రోడ్ల మీద దొర్లుతున్నారు. రియల్ ఒకరు, రీల్ ఒకరు. ఇది అవినీతి కాదు, చంద్రబాబునాయుడు మీద కక్ష సాధింపు అని వాదిస్తున్నారు. మీరు కొన్ని టీవీ ఛానల్స్ చూస్తారో లేదో తెలియదు గానీ మేము అనుకోని పరిస్థితులలో కొన్ని చూడాల్సి వస్తుంది. చంద్రబాబునాయుడుగారిని అరెస్టు చేస్తే ఈ మధ్యన బట్టలు విప్పి రోడ్డు మీద నగ్నంగా భజన చేస్తున్నట్లు మాట్లాడుతున్నారు.

ఉ.11:50

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చంద్రబాబునాయుడుగారిని కుట్టి చంపమని దోమల్ని పంపిస్తున్నారని, దోమలు కుట్టడం ద్వారా విషాన్ని చంద్రబాబునాయుడుగారి శరీరంలోకి ప్రవేశపెడుతున్నారని నిన్నే ఒక ఛానల్‌లో కథనం వేశారు. మరో అడుగు ముందుకు వేసి రాజమండ్రి సెంట్రల్ జైలులో బయోవెపన్స్ ప్రయోగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగారే స్వయంగా పురమాయించి దోమలు కుట్టడం ద్వారా చంద్రబాబునాయుడుగారికి ప్రాణహాని తలపెట్టారని అంటున్నారు. దోమలు చంద్రబాబునాయుడుగారిని కుడితే అవి బ్రతుకుతాయా అధ్యక్షా? జగన్మోహన్‌రెడ్డిగారు చంద్రబాబునాయుడుగారిని అరెస్ట్ చేయడంవలన పరువు పోగొట్టుకున్నారని ఒక ఛానల్‌లో చెబుతున్నారు. చంద్రబాబునాయుడుగారిని అరెస్ట్ చేయడం వలన వందదేశాలలో ఉద్యమం జరుగుతోందని అంటున్నారు. అమరావతి ఉద్యమం జరిగింది కదా! అలాగే జరుగుతోంది.

అధ్యక్షా, అసలు వీళ్ళు ఎంత దిగజారిపోయారంటే అసలు ఇంత కక్షపూరిత ప్రభుత్వాన్ని ఇప్పటివరకు చూడలేదని ఈనాడు పేపర్‌లో రాస్తున్నారు. జైల్లో చంద్రబాబునాయుడుగారికి వేడినీళ్ళు, ఏసీ పెట్టించాలని జగన్మోహన్‌రెడ్డిగారికి తెలియదా? కావాలని ఇబ్బంది పెడుతున్నారు అని మరికొంతమంది అంటున్నారు. ఆయన్ని హౌస్ అరెస్ట్‌కు అడిగితే ఇవ్వలేదు అంటున్నారు. ఇదొక కొత్త విధానం అధ్యక్షా, ఆయన్ని తన ఇంట్లోనే పెట్టి హౌస్ అరెస్ట్ చేసి, చంద్రబాబునాయుడు, లోకేశ్‌ను, వారి కుటుంబ సభ్యులను కలిసే విధంగా చూసి, ఆయనకు కావాల్సిన అచ్చెన్నాయుడు వంటి నాయకులను కలిసి, వారితో మంతనాలు జరుపుకునేలా ఖైదీ వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలని అంటున్నారు. వీరికి ఏది వర్తిస్తే జేబు దొంగలకు కూడా అదే వర్తిస్తుంది కదా!

అధ్యక్షా, చట్టాలకు దొరకనంత మాత్రాన భుజకీర్తులు తగిలించుకుంటే సరిపోతుందా? సీఎంగారు లండన్ వెళ్ళేముందు ఎవరెవర్ని లేపేయాలో లిస్ట్ రాసి ఇచ్చారని టీవీ5లో చెబుతున్నారు. అంటే వారి అక్కసు ఏ స్థాయికి వెళ్ళిందనేది చెబుతున్నాను. నిన్న రాత్రి రేణుకాచౌదరిగారు మాట్లాడిన ఒక వీడియో చూశాను. ఆ వీడియోలో ఆమె సామాజికవర్గం మీద జగన్మోహన్‌రెడ్డిగారు దాడి చేస్తున్నారు అంటున్నారు. ఇంకా నేను గౌరవంగా చెబుతున్నాను, ఆమె వేరే భాష వాడింది. మదం అణిచేస్తాం, వార్నింగ్ ఇస్తున్నాను అంటూ ఒక మాట చెప్పింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఎన్నికలకు వెళ్ళే వారందరికీ మానసిక స్థితి చెక్ చేయించే విధానం రావాలి అన్నారు. మేము కూడా అదే కోరుకుంటున్నాము. ఇప్పుడే మీరు బాలకృష్ణగారిని చూశారు. ఈ దేశం మొత్తం మీద మెంటల్ కేసు అని సర్టిఫికేట్ తెచ్చుకున్న ఎమ్మెల్యే ఒక్క బాలకృష్ణ మాత్రమే. ఈ దేశంలో నాలుగు హాస్పిటల్స్ ఆయనకు సర్టిఫికేట్ ఇచ్చాయి. ఆయన సర్టిఫైడ్ సైకో. ఈ దేశంలో ప్రజాప్రతినిధులలో ఎవరికైనా సైకో అని సర్టిఫికేట్ ఉంటే అది చంద్రబాబునాయుడుగారి వియ్యంకుడు, బావమరిది, లోకేశ్‌కు మామగారైన బాలకృష్ణగారికి ఒక్కరికే ఉంది. అధ్యక్షా, నిన్న సభలో ఎలాంటి సైగలు చేస్తున్నారో చూశాము. నువ్వు మీసం ఎందుకు తిప్పావు, తొడ ఎందుకు కొట్టావు అని మా మంత్రి అంబటి రాంబాబుగారు అడుగుతుంటే బయట ప్రెస్‌మీట్‌లో అది తన వృత్తి ధర్మం, తన వృత్తి ధర్మాన్ని అవమానిస్తున్నారు అంటున్నారు. సభకు వచ్చి బెంచీ ఎక్కి నిలబడ్డారు. చంద్రబాబునాయుడుగారి సీట్లో కూర్చున్నారు. విజిల్స్ వేస్తున్నారు. రేణుకాచౌదరిగారు మెంటల్ సర్టిఫికేట్స్ తీసుకోవాలి అని చెప్పారు కాబట్టి ఇదంతా చెబుతున్నాను. లేదంటే చెప్పాల్సిన అవసరం లేదు. సర్టిఫికేట్స్ తీసుకుంటే చంద్రబాబునాయుడుగారికి ఏ సర్టిఫికేట్ వస్తుందో, బాలకృష్ణగారికి ఏ సర్టిఫికేట్ వస్తుందో, లోకేశ్‌కు ఏ సర్టిఫికేట్ వస్తుందో తెలుస్తుంది.

అధ్యక్షా, ఒక జాతిపితను, ఒక స్వాతంత్ర్య సమరయోధుడిని అరెస్ట్ చేస్తే ఎంత బాధపడతారో, అలాగే చంద్రబాబుని అరెస్ట్ చేస్తే ఎల్లోమీడియా, రేణుకా చౌదరిలాంటి వారు అంత బాధపడుతున్నారు. సమయం కలిసిరాకపోతే ఎలా ఉంటుందంటే ఎంతోమంది సి.జె (చీఫ్ జస్టిస్)లను చూసిన ఆయన, రాజమండ్రి సీజే (సెంట్రల్ జైలు) చూస్తున్నారు. పాపం పండితే అలాగే ఉంటుంది. ఒక వ్యక్తి ముఖ్యమంత్రిగారి గురించి నువ్వెంత, నీ స్థాయి ఎంత అని అంటున్నారు, సీఎం స్థాయి గురించి ఈ

దేశానికి, ఈ ప్రపంచానికి ఎవరైనా చెప్పాలా అధ్యక్షా? దిల్లీలో సోనియాగాంధీగారు అధికారంలో ఉన్నప్పుడే ఢీ అంటే ఢీ కొట్టిన స్థాయి గురించి చెప్పాలా, ఒంటి చేత్తో 151 సీట్లు గెలిపించుకున్న జగన్మోహన్‌రెడ్డిగారి స్థాయి ఏంటో ఈ దేశానికి ప్రత్యేకంగా చెప్పాలా? మాట ఇస్తే వెనక్కి వెళ్ళను అది కష్టమైనా, నష్టమైనా సరే మాట మీద నిలబడతాను అని చెప్పి అలా నిలబడిన జగన్మోహన్‌రెడ్డిగారి స్థాయి గురించి చంద్రబాబునాయుడుగారు చెప్పాలా? అధికారంలోకి వచ్చిన మర్నాడే మేనిఫెస్టోను అమలుచేసిన ముఖ్యమంత్రిగారి స్థాయి ఏమిటి, వాళ్ళ స్థాయి ఏమిటి? ఒక్క సీటు గెలవడమే కష్టమై మంగళగిరిలోనే ఓడిపోయిన వారి బ్రతుకు ఎంత, ఇక్కడ వీళ్ళ పరిస్థితి ఏమిటి?

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సంక్షేమం గురించి మాట్లాడేటప్పుడు ఎప్పుడూ ఒక మాట అంటూ ఉంటారు. నాన్న ఒక్క అడుగు ముందుకు వేస్తే నేను నాలుగు అడుగులు ముందుకు వేస్తాను అంటారు. ఆ విషయం వాళ్ళు మరిచిపోయారు. వారికి ఆ విషయం మైండ్‌లో లేదు. అధ్యక్షా, ఒక విషయం దర్యాప్తు చేయాలని ఈ సభ ద్వారా మిమ్మల్ని కోరుతున్నాను. 2018లో చంద్రబాబునాయుడుగారు సీబీఐని ఈ రాష్ట్రంలో అడుగు పెట్టవద్దని ఒక ఆదేశం ఇచ్చారు. బహుశా ఈ స్కిల్ స్కామ్, ఫైబర్‌నెట్ వస్తాయనుకున్నప్పుడు చెప్పి ఉంటారు. ఇలాంటివన్ని బయటకు వచ్చి దొరికిపోతామేమో అని చంద్రబాబునాయుడు అత్యంత తెలివితేటలు ఉపయోగించి ముందుగా మీ పర్మిషన్ తీసుకోకుండా అరెస్ట్ చేయకూడదని 17ఎ సెక్షన్ తీసుకువచ్చారని టీవీ5లో చెబుతున్నారు. టీవీ5 ఛానల్‌వాళ్ళు ఆయనకు మంచి చేస్తున్నారో చెడు చేస్తున్నారో వారికే తెలియదు. ఇలాంటివి చేసి దొరికిపోతామనే ఆ సెక్షన్ తీసుకువచ్చారట. అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు కరకట్ట దగ్గర నివాసం ఉండేవారు. దానిని సీఎం క్యాంపు ఆఫీసు అని కూడా డిక్లేర్ చేయలేదు. దానిమీద ఇష్యూ వస్తే లింగమనేని వారు హైకోర్టులో అఫిడవిట్ వేశారు. ఆ అఫిడవిట్‌లో as a token of respect and patriotism, this was given to CM అని చంద్రబాబుకు ఇచ్చినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేయడం వలన పెద్ద ఉద్యమం నడుస్తోందని ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 చెబుతున్నాయి. కానీ అది ఫేక్ ఉద్యమం. అది అమరావతి ఉద్యమం లాంటిది. ఇది ఆంధ్రజ్యోతి ఉద్యమం, ఈనాడు ఉద్యమం లాంటిది. నేను ముందు చెప్పినట్లు రేణుకా చౌదరి లాంటి వారి ఉద్యమమే తప్ప ఇదేమీ జనం చేస్తున్న ఉద్యమం కాదు.

అధ్యక్షా, చంద్రబాబునాయుడు గురించి చెప్పాలంటే, భువనేశ్వరి కార్బొట్స్ అండ్ కెమికల్స్ సంస్థను 1986లో ప్రారంభించి 5ఎకరాలు హామీగా పెట్టి ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుండి ₹40లక్షలు అప్పు తీసుకున్నారు. సకాలంలో ఆ అప్పు కట్టలేదు. తరవాత చంద్రబాబునాయుడుగారు హామీగా పెట్టిన రేణిగుంటలో భూమి రేట్లు పెరిగాయని 2001లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో one time settlement చేసి ₹40లక్షల అప్పు 17 సంవత్సరాల తరవాత ₹11లక్షలకు కొట్టేశారు. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు కేబినెట్ సబ్ కమిటీ వేసినప్పుడు మేము స్టడీ చేస్తుంటే కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చాయి. అందులో బెల్లం స్కామ్ ఒకటి ఉంది.

మ.12:00

చంద్రన్న కానుక పథకంలో ప్రజలకు బెల్లం ఇచ్చారు. ఇండియాలో బెల్లం మార్కెట్‌లో అనకాపల్లి రెండవ స్థానంలో ఉంది. మహారాష్ట్రలో, గుజరాత్‌లో మొదటి బెల్లం మార్కెట్ ఉన్నది. అక్కడ నుంచి మాత్రమే కోనుగోలు చేసేందుకు వీలుగా నిబంధనలు సూచించారు. ఒక్క రైతుగానీ, వ్యాపారిగాని అనకాపల్లిలో కొనకుండా ₹100కోట్ల రూపాయల బెల్లం అక్కడ నుంచి కొన్నారు. నిజంగా రైతులమీద ప్రేమ ఉంటే రైతుల నుంచి కొని లేదా మార్కెట్ ద్వారా వినియోగదారులకు ఇస్తే అది కానుక అనుకోవచ్చు. NREGS కూలీలకు వేసవికాలంలో మజ్జిగ కోసం హెరిటేజ్ కంపెనీ నుండి కొనమని గవర్నమెంట్ ఆర్డర్‌ను జారీ చేశారు. వీళ్లు నీతి గురించి చెబుతారు. చంద్రన్నకానుకలో నెయ్యిని హెరిటెజ్ కంపెనీ నుంచి కొనమని గవర్నమెంట్ ఆర్డర్ జారీ చేసిన బ్యాచ్. ఇప్పుడు చంద్రబాబునాయుడు గారు నీతిమంతుడని, నీతి అనే పదం ఈయన కోసం పుట్టింది అన్నారు. చంద్రబాబునాయుడుగారిని జైల్లో వెయ్యడం వలన మన రాష్ట్రంలో ఉన్న పార్టీలతోబాటు వై.ఎస్.ఆర్ పార్టీ క్యాడర్ కూడా ఆగ్రహంతో ఉన్నాయని ఆంధ్రజ్యోతి మీడియా చెప్పింది. ఇలా లేపి లేపి దండెంలా వాళ్ల కింద పడ్డారు.

అధ్యక్షా, వీళ్లూ హైదరాబాద్‌లో ఓటుకి నోటు కేసులో దొరక్కుండా ఉంటే ఇవాళ మన రాష్ట్రంలో ఇంకొక పది సంవత్సరాల దాకా ఉమ్మడి రాజధానిని ఉంచమని ఉద్యమం ఆగకుండా జరిగేది. రాత్రికి రాత్రికి మూటాముల్లె సర్దుకొని పారిపోయి, చెట్టుకి ఒకరు, పుట్టకి ఒకరిగా చేసి దిక్కుమాలిన పరిపాలన చేశారు. ప్రత్యేక హోదా వద్దు అక్కర్లేదు, ప్యాకేజీ ఇవ్వమని స్వీట్లు పంచి, ప్రధానమంత్రిని పిలిచి మట్టి మశానం, నీళ్లను ఇవ్వండి అని చెంబుతో అడిగిన చంద్రబాబు, ఈ రాష్ట్రానికి న్యాయం చేశాడా? అన్యాయం చేశాడా? ఒక ప్రక్కన స్కాంలు, ఇంకో ప్రక్కన చాలా దుర్మార్గమైన పద్ధతీ పాడూ లేని పరిపాలన. చంద్రబాబుకి అన్యాయాలు, మోసాలు manipulatedగా రక్తంలో ఇంకిపోయాయి. వ్యవస్థలను మేనేజ్ చేసి చాలా కాలం నుంచి పబ్బం గడుపుకొంటూ వచ్చి తాను చాలా గొప్పవాడినని కోర్టుల నుండి స్టేలు తెచ్చుకొని చాలా కాలం గడిపారు. మన కేసులని చూడడానికి ఎల్లకాలం బంధువులు, ఆత్మబంధువులు ఉండరు. చంద్రబాబునాయుడు 40ఏళ్లు చేసిన పాపానికి జైల్లో కూర్చొని ఒక్కసారి ఆలోచిస్తే పరివర్తన వస్తుందేమో అని ఆలోచన చేసుకొనే సమయం వస్తుంది. రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర నుంచి నమ్మినవాళ్లను ఎలా మోసం చేశాను, నా కుటుంబ సభ్యులకు ఏవిధంగా వెన్నుపోటు పొడిచాను, నా గురువులకి ఎలా పంగనామాలు పెట్టాను, ఇవన్నీ జైల్లో కూర్చొని అలోచిస్తే పరివర్తన వస్తుంది.

అధ్యక్షా, గుంటూరు శేషేంద్రశర్మ అనే పెద్ద కవి వ్రాసిన కవితను ఈమధ్య రాజకీయ నాయకులు అనుసరిస్తున్నారు. "సముద్రం ఒకడి కాళ్ల దగ్గర కూర్చొని మొరగదు, తుపాను గొంతు చిత్తం అనడం ఎరగదు, పర్వతం ఒకడికి వంగి సలాం చెయ్యదు "ఈ వాక్యాలు వింటే నాకు గౌరవ ముఖ్యమంత్రి

వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు గుర్తుకు వచ్చారు, నా దారి రహదారి అంటూ ముందుకు వెళతారు. ఈమధ్య అర్థమయిందా రాజా అని డైలాగులు అందరూ చెబుతున్నారు. పరిస్థితులు వచ్చినప్పుడు అర్థం చేసుకోవాలి. ప్రభువులకు ప్రతిపూట స్వామిభక్తిని ప్రదర్శించే బానిసల గురించి కాదు ఈ పదాలు ఆయన వ్రాసింది. శిఖరం అని చెప్పుకునేవారు రోడ్డు మీద కూలపడిపోతారు. వాళ్ల గురించి వ్రాయలేదు. ఈ మాటలు తుపాను, సముద్రం, పర్వతం లాంటి మన ముఖ్యమంత్రిగారికి వర్తిస్తాయి. ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తూ ఇచ్చిన హామీలను 97శాతం పైగా అమలుచేసి, ప్రతిరోజు ఏ కుటుంబానికి ఏవిధంగా సహాయపడాలనే ఆలోచనతో ముందుకు వెళ్తుంటే, ఓర్వలేని మనుషులు రకరకాలుగా మాట్లాడారు. యుద్ధం అనే పదం కూడా ఈమధ్య అస్తమానం పలుకుతున్నారు. చివరకు లోకేశ్ కూడా యుద్ధం అన్నారు. యుద్ధకళలో ఆరితేరిన మా నాయకుడికి యుద్ధం కొత్త కాదు. ఎవరి మీద కక్ష సాధింపు చేయవలసిన అవసరం మా ముఖ్యమంత్రిగారికి లేదు. జనం కోసం తపనపడి, నిలబడినవాడికి యుద్ధంతో ఏమి అవసరం? రాజకీయ కక్షలు, కార్పణ్యాలతో తప్పులు వారు చేసి వై.ఎస్.ఆర్ ప్రభుత్వం తప్పుడు ప్రభుత్వం, తప్పులు చేస్తుందని చెప్పే ప్రయత్నాలు చేస్తారా? తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈరోజు సస్పెండ్ అయి సభనుంచి వెళ్లారు.

ఈరోజు డిబేట్ స్కిల్ డెవలప్‌మెంట్ గురించి నిలబడి వారి వాదన వినిపించలేకపోయారు. ఈ సభలో బాలకృష్ణగారు చంద్రబాబునాయుడుగారి స్కిల్ డెవలప్‌మెంట్ గురించి, ఈరోజు ఎందుకు మాట్లాడరు? సినిమాలో గంటలు తరబడి డైలాగులు చెబుతారు. ప్లూట్ సింహం ముందు కాదు జింకముందు ఊదు అని డైలాగులు చెబుతారు ఆయన మాట్లాడేది మనకే సగం అర్థం కాదు. వాళ్లకు తెలుసు మన రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్, అమరావతి స్కాం, ఫైబర్‌నెట్ స్కాం రకరకాల స్కాంలలో కోట్లాది రూపాయలు దిగమింగిన సంగతి ప్రజలందరికీ తెలుసు. పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగినట్లుగా, మాకు ఏమీ తెలియదని చెప్పారు. ఇన్‌కమ్‌ట్యాక్స్ ఇచ్చిన నోటీస్ అబద్ధమా, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు రెస్పాండ్ అయినది అబద్ధమా? చాలా రోజుల క్రితం చంద్రబాబునాయుడుగారి ప్రైవేట్ సెక్రటరీ ఇంటిమీద ఇన్‌కమ్ ట్యాక్స్ దాడులు జరిపి, ల్యాప్‌ట్యాప్‌లతో సహా పట్టుకొనిపోయిన సంఘటన అబద్ధమా? ఫోన్ చాట్‌లు రికవరీ చేసిన మాట అబద్ధమా? ఈ వ్యవహారంతో మాకు సంబంధం లేదని సీమెన్స్ చెప్పడం అబద్ధమా? సీమెన్స్ సర్వీసు అనే సంస్థ దాదాపు 80దేశాలతో కార్యకలాపాలు కలిగిన సంస్థ. ఈ వ్యవహారంతో మాకు ఎలాంటి సంబంధాలు, ఒప్పందాలు లేవని చెప్పింది. దొంగ సంతకాలు పెట్టి కావలసిన అధికారులను నియమించుకొని ఇష్టం వచ్చినట్లు పరుగుల మీద ఫైల్స్ నడిపించి అధికారులు వద్దన్నా డబ్బులు రిలీజ్ చేసుకొని ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా దిగమింగేసి ఇంకా చంద్రబాబునాయుడుగారికి సంబంధం లేదని చెప్పడంలో సిగ్గులేదా అని అడుగుతున్నాను. ఏ మొహం పెట్టుకొని నీతిమంతమైన పరిపాలన 2014నుంచి 2019వరకు ప్రజలకు ఇచ్చామని తెలుగుదేశం నాయకులు చెప్పగలుగుతారు. గొప్ప మహానగరాన్ని నిర్మిస్తామని చెప్పారు. గ్రాఫిక్స్‌తో కాలం వెళ్లబుచ్చారు. దేనిలో వారు ఘనత సాధించారని అడుగుతున్నాను.

మ.12:10

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు తప్పు చేయలేదని వాదిస్తూనే ₹370 కోట్లు పెద్ద మొత్తమా అని మీడియాలో ఒకాయన అడిగారు. ఇలాంటి తప్పులు జరుగుతాయనే 17Aలాంటి సెక్షన్లను చంద్రబాబు నాయుడుగారు తీసుకొచ్చి పెట్టారని అన్నారు. వాళ్లు మేము ఈ తప్పులు చేయడానికి, ఇలా తినేయడానికి మాకు రైట్ ఉంది అని వాదించడం దుర్మార్గమని మళ్లీ మళ్లీ మీద్వారా తెలియచేస్తున్నాను. ఇంకా సబ్జెక్ట్స్ ఉన్నాయి. అధ్యక్షా, ఈ కాపీ మీకు పంపించమంటే పంపిస్తాను. ఇది ప్రభుత్వానికి సీమెన్స్ కంపెనీ ఇచ్చిన మెయిల్ కాపీ. సీఐడీ డిపార్ట్‌మెంటు నుంచి లెటర్ రాస్తే "గ్రాంట్-ఇన్-ఎయిడ్ లాంటివేమీ మేము చేయము అని మన ప్రభుత్వానికి సీమెన్స్ నుంచి వచ్చిన మెయిల్ ఇది. ఇవన్నీ అప్పటి ప్రభుత్వం సృష్టించిన కథలు. అందుకే ఇంకా లోతుగా దర్యాప్తు జరగాల్సిన అవసరముంది. ఇది బయటకు వచ్చింది కాబట్టి 2014-19 మధ్య జరిగిన ఇతర అవకతవకలు, ఇతర స్కామ్స్ మీద ఇంకా గట్టిగా త్వరితగతిన ఎంక్వైరీ పూర్తి చేయాలని, దోషులను శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారిని ఉంచిన జైలులో ఒక ఖైదీ డెంగీ వచ్చి చనిపోయారట. ఆ ఖైదీని డెంగీతోనే జైలుకు తీసుకువచ్చారు. తరువాత ఆయనకు వైద్యం చేసినా చనిపోయాడు. ఆ దోమలన్నీ చంద్రబాబు నాయుడుని కుడతాయి. డెంగీ ఒక మనిషి నుంచి మరొక మనిషికి వ్యాపిస్తుందని మాట్లాడుతున్నారు. జైలర్ నాలుగు రోజులు సెలవు పెడితే ఈనాడు పేపర్‌లో కుట్ర చేయడానికి ప్రభుత్వం జైలర్‌తో సెలవు పెట్టించింది అని రాశారు. కానీ తరవాత ఆ అధికారి భార్య చనిపోయారనే వార్త బయటకు వచ్చింది. అప్పుడైనా కనీసం ఈనాడు పేపర్‌లో మేము తప్పు రాశాము అని ఖండిస్తూ రాస్తారేమో అనుకున్నాను. కనీసం ఆ అధికారికి క్షమాపణలు చెబుతారేమోననుకున్నాను. చంద్రబాబు నాయుడు గారు ప్రతి సంక్షోభాన్ని ఒక అవకాశంగా మలచుకోండి అని చెబుతుంటారు. అలాగే ప్రతి అబద్ధాన్ని ఒక నిజంగా మలచి చూపించాలని వాళ్ల మీడియా ప్రయత్నం చేస్తున్నది. అందుకే మన ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు అన్ని విషయాల్లో నిజానిజాలు చెప్పాలి. నిజానిజాలు బయటకు చెప్పకపోతే అబద్ధమే నిజంగా పరిభ్రమించి మళ్లీ వెనక్కు వచ్చే పరిస్థితులు కనబడుతున్నాయి. ఎందుకంటే నేను ఇప్పుడు ఒక ఉదాహరణ చెప్పాను. జైలర్ సెలవు విషయంలో అబద్ధాలు చెబుతున్నారు. జైలులో ఏ ఖైదీకి ఇవ్వనన్ని సౌకర్యాలు ఆయనకు కల్పిస్తుంటే ఆయన్ని చాలా ఇబ్బందిపెడుతున్నారని ప్రచారం జరుగుతున్నది. చంద్రబాబు నాయుడు గారి సౌకర్యాలేమిటి, ఆ కథ కమామీషు ఏమిటో చెబితే మంచిది. ఎందుకంటే అది జైలా లేక ఇంకేమైనానా? అన్ని రాజభోగాలు ఇస్తున్నారేంటని జనం నవ్వుకుంటారు. కాబట్టి దయచేసి ఎప్పటికప్పుడు ఈ వివరాలన్నీ తెలియచేయమని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (SRI PERNI VENKATARAMAIAH) (మచిలీపట్నం)ః అధ్యక్షా, సహచర మిత్రుడు కన్నబాబుగారు, గౌరవ సహచర శాసనసభ్యుడు ప్రస్తుత రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబు నాయుడు గారి గురించి ఆయన జైలుకి వెళ్లవలసిన పరిస్థితుల గురించి చాలా సోదాహరణంగా వివరించారు. ఆయన చెప్పే క్రమంలో ఎక్కడైనా మిస్ అయినవి ఉంటే తమరి ద్వారా ఈ సభకు తెలియచెప్పాలనే ఉద్దేశంతో నాలుగు మాటలు చెప్పదలచుకున్నాను.

అధ్యక్షా, మన సహచర శాసనసభ్యుడు, ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా ఉన్న గౌరవ చంద్రబాబు నాయుడు గారి స్కాం గురించి ఆయన స్నేహితులు మాట్లాడుతున్నారు. ఒక ఐఏఎస్ అధికారి కోర్టు ముందు వాంగ్మూలంలో నా స్టేట్‌మెంటు ద్వారా ఆయన్ని జైలులో పెట్టడం చాలా బాధగా ఉందని మాట్లాడారు. జడ్జి గారి దగ్గర ముఖ్యమంత్రి గారి ఒత్తిడి మేరకే మేము డబ్బు రిలీజ్ చేశామని చెప్పారు. మాజీ ఐఏఎస్ అధికారి మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులు విధాన నిర్ణయాన్ని మాత్రమే చేస్తారు తప్ప స్కాంలు గట్రా పాలకులకు అవకాశముండదు, వాళ్లకు బాధ్యత లేదని మాట్లాడారు. వాళ్లందరికీ చంద్రబాబు నాయుడు గారి మీద ఉన్న ప్రేమతో వాస్తవాలను చూడలేకపోయిన పరిస్థితులు కనబడుతున్నాయి. అయ్యా ఒకసారి వాస్తవాలు చూడండి. చంద్రబాబు నాయుడు గారు ఈ డబ్బు ఎత్తేయడానికి ఈ పథకం రచించడంలో ఎంత ఆత్రంగా వ్యవహరించారనేది చూస్తే, 2014లో ఆయన ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆగస్టు 22వ తేదీన సీమెన్స్ ఇండియా ప్రతినిధి, డిజైన్‌టెక్ ప్రతినిధితో చంద్రబాబు నాయుడు గారిని కలిస్తే, చంద్రబాబు నాయుడు గారిని వారు కలిసిన 19 రోజులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటివరకూ లేని స్కిల్ డెవలప్‌మెంటు డిపార్ట్‌మెంటు ఒకటి ఏర్పాటు చేశారు. ఒక వ్యక్తి ఒక వ్యాపారాన్ని, ఒక స్కీమును గురించి చంద్రబాబు నాయుడు గారికి చెప్పగానే ఆయనకు ఒక అద్భుతమైన పథకంగా కనిపించి వెంటనే 19 రోజులకే ప్రభుత్వంలో ఒక శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. డిజైన్‌టెక్ అనే ఒక డొల్ల కంపెనీ సీమెన్స్ పేరు చెప్పిన ఒక స్కాం చేసే వ్యక్తి ఇద్దరూ కలిసి చంద్రబాబు నాయుడు గారిని కలిసిన తరువాత 19 రోజులకే స్కిల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, వెంటనే గంటా సుబ్బారావు అనే వ్యక్తిని విద్యాశాఖలో ఎక్స్‌ఆఫిషియో సెక్రటరీగా నియమించి ఈ స్కిల్ డెవలప్‌మెంటు మొత్తాన్ని చూడమని ఆయనకు చెప్పారు. కొద్ది రోజులకే తెలుగుదేశం పార్టీ జమా ఖర్చులు, చంద్రబాబు జమా ఖర్చులు చూసే, దొంగ ఫండ్స్ అకౌంట్‌లోకి రాకుండా డబ్బులు ఎట్లా తేవాలి, ఎలక్షన్లకు ఎవరెవర్ని కొనుగోలు చేయాలి, ఈవిధమైన తప్పుడు పనులు చూసే ఒక ఆడిటర్‌ని తీసుకువచ్చి ప్రభుత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆడిటర్‌గా నియమించారు. ఒక ముఖ్యమంత్రిగా ఒక పార్టీకి సంబంధించి లెక్కలు చూస్తున్న వ్యక్తిని ప్రభుత్వంలో ఒక శాఖకు ఆడిటర్‌గా రాష్ట్ర అవతరణ దినోత్సవమైన నవంబర్ ఒకటవ తేదీన నియమించారు.

అదేకాకుండా గంటా సుబ్బారావు గారిని మూడు చోట్ల నియమించారు. స్కిల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్‌లో ఫైల్ మొదలైతే సచివాలయంలో ఫైల్ చూసి అప్రూవల్ చేసే పోస్టులో కూడా గంటా సుబ్బారావు ఉన్నాడు. మరలా పైన ముఖ్యమంత్రి గారి కార్యాలయంలో ముఖ్యమంత్రికి ఎక్స్ అఫిషియో

సెక్రటరీగా అక్కడ కూడా ఉన్నాడు. ఎందుకంటే గంటా సుబ్బారావుకి, చంద్రబాబు నాయుడు గారికి తప్ప మరెవ్వరికీ ఈ స్కిల్ డెవలప్‌మెంటులో ఏమి జరుగుతుందో తెలియకూడదనే కుట్రలో భాగమనేది ఎవర్ని అడిగినా చెబుతారు. జైలు బయట చంద్రబాబు నాయుడు గారి బంధువు ఒకామె 8 సంవత్సరాల వయస్సున్న మా అబ్బాయి కూడా ఈ రిమాండ్‌లో ఏమీ లేదు, మా పెద్దాయన్ని అనవసరంగా అరెస్టు చేశారని అంటున్నాడంది. ఆ 8 సంవత్సరాల బాబుకి మీ తాతగారు ఈ విధంగా చేశాడని చెబితే అతనికి కూడా మా తాత దీంట్లో డబ్బులు ఎత్తేశాడని అర్థమవుతుంది. మా తాత ఎంత ఆత్రపడ్డాడు, డిజైన్‌టెక్‌కి సంబంధించిన బ్రోకర్ 22వ తేదీన రావడమేమిటి, అతను వచ్చిన 19 రోజులకి డిపార్ట్‌మెంటు పెట్టడమేమిటి, డిపార్ట్‌మెంటు పెట్టిన వెంటనే గంటా సుబ్బారావుని తేవడమేమిటి, పార్టీలో లెక్కలు చూసే వ్యక్తిని మరలా డిపార్ట్‌మెంటులో పెట్టడమేమిటి, ఇట్లాంటివన్నీ చూస్తే మనకర్థమవుతుంది.

మ.12:20

తాత స్కిల్డ్ అని మనకు అర్థమైంది. మనవడికి కూడా అర్థమవుతుంది. ఈ డేట్లు చూస్తే ఎంత ఆత్రంగా గబగబా డబ్బులు తీసుకోవడానికి పథకం రచించారో అర్థమవుతుంది. కేబినెట్‌లో మంత్రులందరినీ కూర్చోబెట్టి ఐ-ప్యాడ్‌లు పెట్టి చూస్తూ ఉండేవారు. మనం కూడా టీవీలలో చూశాము. ఫిబ్రవరి 6న వాళ్లందరికీ సీమెన్స్ పెద్ద కంపెనీ, ₹3,000కోట్లు నన్ను చూసి ఇస్తున్నది, మనం ₹330కోట్లు ఇస్తే చాలు అని అందరికీ చెప్పి కేబినెట్‌లో ఆమోదింపచేశారు. ఒక్కొక్క క్లస్టర్‌కి ₹546కోట్లు చొప్పున ఆరు క్లస్టర్లు పెట్టాలి, అందులో 90 శాతం సీమెన్స్ పెడుతుంది, 10శాతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెడుతుందని చెప్పారు. చంద్రబాబునాయుడు గారి గ్లామర్ చూసి, ఆయన గడ్డం చూసి మొత్తం ₹3,281కోట్ల ప్రాజెక్టు పరిగెత్తుకు వచ్చింది, సంచులతో డబ్బులను తెచ్చింది అని గతంలో గొప్పగా చెప్పుకున్నారు. రాష్ట్రప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, సీమెన్స్ ఇండియా, డిజైన్‌టెక్ మూడు కలిసి ₹3,300కోట్లతో ఒక ప్రాజెక్టును అమలుచేయాలనే ఒప్పందం చేసుకుంటాయని జూన్ 30న జీవో ఇచ్చారు. ఇంతకుముందు సభ్యులు మాట్లాడినప్పుడు అందులో తారీఖు లేదు, కరెంటు పోయిందని అన్నారు. డబ్బులు తీసుకుపోయిన దొంగ గుండు చేయించుకుని వచ్చి సాక్ష్యం కూడా చెప్పించారని అన్నారు. తారీఖు ఒకటే కాదు, సీమెన్స్ ₹3,000కోట్లు కూడా ఒప్పందంలో లేదు. అదేమంటే దానికి కూడా కరెంటు పోయింది. తేదీ లేకపోవడం, కరెంటు పోవడం ఇవన్నీ కూడా వారి ఎత్తుగడలో భాగమే. ఇవాళ కాకపోతే ఎప్పటికైనా ఇవన్నీ తెలియాల్సినవే. జీవో ఇచ్చినప్పుడే ఒప్పందం కూడా జరిగింది. అంటే గోతి కాడ నక్కల వలే ఉన్నారు. జీవోలో ₹3,000కోట్లు ఉంటాయి, ఒప్పందంలో మాయమవుతాయి. జీవో సీమెన్స్ పేరు మీద ఇస్తారు, ఒప్పందంలో మాత్రం ఒక డొల్ల కంపెనీ ఉంటుంది. రెండు డొల్ల కంపెనీలు కలిసి సుమన్ బోస్, వికాస్ ఖన్వేల్కర్‌తో ఒప్పందం చేసుకున్నారు. ఎంఓయూ అయిన వెంటనే ఈ కథ మొదలవుతుంది.

నిజంగా చంద్రబాబు నాయుడు గారు నిజాయితీపరులైతే, నిక్కచ్చి మనిషైతే ప్రభుత్వం పంపించే డబ్బులు ₹370కోట్లు జీఎస్టీతో కలిపి సీమెన్స్ కంపెనీకి కదా పంపాలి! వారికి పంపకుండా డిజైన్‌టెక్ అనే డొల్ల కంపెనీకి ₹370కోట్లు ఎందుకు పంపారు, ఎలా పంపారు? ఫైల్ అప్రూవ్ చేసిందెవరు? గంటా సుబ్బారావు ఫైల్ రాస్తారు. సీమెన్స్ కంపెనీ ఇంకా డబ్బులు పంపలేదు, ₹371కోట్లు జీఎస్టీతో కలిపి డిజైన్‌టెక్‌కి పేమెంట్ చేయమని సుబ్బారావు ఫైల్ ఇనీషియేట్ చేస్తారు. దానిని చంకలో పెట్టుకొని సెక్రటేరియట్‌కి వెళ్లి అక్కడే స్కిల్ డెవలప్‌మెంట్ ఎక్స్-అఫిషియో సెక్రటరీ తరఫున అప్రూవల్ ఇస్తారు, మళ్లీ అదే ఫైల్ తీసుకుని చంద్రబాబునాయుడు పేషీకి వెళ్లి అక్కడ స్పెషల్ సెక్రటరీ టు చీఫ్ మినిస్టర్ హోదాలో చంద్రబాబుతో సంతకం పెట్టించుకుంటారు. సీమెన్స్ కంపెనీకి కాకుండా ₹371కోట్లు డిజైన్‌టెక్‌కు అర్జంట్‌గా పంపండి అని అప్రూవల్ ఇస్తారు. అదే గంటా సుబ్బారావు, ఆ ఫైల్ తీసుకుని సరాసరి ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ దగ్గరకు వచ్చి, ముఖ్యమంత్రి గారి దగ్గర సమావేశం జరిగింది, సమావేశం మినిట్స్ ప్రకారం ₹371కోట్లు అర్జంటుగా డిజైన్‌టెక్‌కు పంపమని మాట్లాడతారు. సీమెన్స్‌తో కదా మనకి ఒప్పందం జరిగింది, డిజైన్‌టెక్‌కు పంపడమేమిటని ఒక్క మాట ఎవరూ మాట్లాడలేదు. చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు ఈ డబ్బులు పంపించేశామని అందరూ తేలుకుట్టిన దొంగల్లాగా కూర్చున్నారు.

(శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అధ్యక్షస్థానం వహించారు)

ఒప్పందం జరిగిన ఒక నెలకు ముకుల్ అగర్వాల్ అనే వ్యక్తి ద్వారా స్కిల్లర్ కంపెనీని ఏర్పాటు చేశారు. ₹371కోట్లలో ఎక్కువ భాగం దోచుకోవడానికి డొల్ల కంపెనీలను ముందుగానే ఏర్పాటు చేశారు. ఇదంతా ప్లాన్ ప్రకారమే జరిగింది. ప్రభుత్వం సీమెన్స్ కంపెనీకి పంపకుండా డిజైన్‌టెక్‌కు డబ్బులు పంపించి, అక్కడ నుండి పి.వి.ఎస్.పి. పెల్ కంపెనీని ఏర్పాటు చేసి ఆ పి.వి.ఎస్.పి.కి డబ్బులు పంపిస్తారు. అక్కడ నుండి 34 డొల్ల కంపెనీలకు ఈ మొత్తాన్ని పంపారు. యోగేష్ గుప్తా అనే మనీ డీలర్ ఉన్నారు. ఆయన చంద్రబాబు నాయుడు వంటి అవినీతిపరులకు ఎక్కడెక్కడ డబ్బులు అవసరమో గుర్తించి, డొల్ల కంపెనీలు ఏర్పాటుచేసి వాటి నుండి హవాలా ద్వారా వారికి కావలసిన వారికి డబ్బులను చేతులు మార్చడం ఆయన వృత్తి. ఆ విధంగా కేబినెట్ తీర్మానం, ప్రభుత్వ జీవో, ఒప్పందం ప్రకారం ప్రభుత్వం డబ్బులు సీమెన్స్‌కు వెళ్లకుండా డొల్ల కంపెనీలకు, అక్కడ నుండి హవాలా ద్వారా యోగేష్ గుప్తా వల్ల చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస్‌కి చేరతాయి. అలాగే, లోకేశ్‌నాయుడి స్నేహితుడు కిలారి రాజేష్‌కి ఆ డబ్బులన్నీ తీసుకువచ్చి ఇస్తారు. ఇవాళ చంద్రబాబునాయుడు గారు పతివ్రత కబుర్లు చెబుతున్నారు. లోకమంతా నేను పతివ్రతని, నీతికి మారుపేరు అని చెప్పుకుని తిరుగుతారు. ఇప్పటివరకూ సభలో కూర్చుని ఈలలు ఊదిన వ్యక్తి ఇది పవిత్రమైన చట్టసభ అనేది కూడా తెలియకుండా ఒళ్లు మరచిపోయి వారికున్న పూర్వపు రుగ్మతను ప్రదర్శిస్తూ, కుర్చీలపై నుంచున్న వారిని ఒకటే ప్రశ్నిస్తున్నాను. ₹330కోట్లతో ప్రభుత్వం ఒక కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఒక్క నయాపైసా సీమెన్స్ కంపెనీ నుండి రాకుండా కనీసం ఒక్కటంటే ఒక్క క్లస్టర్ గానీ, ఒక్క స్కిల్

డెవలప్‌మెంట్ సెంటర్‌గానీ ఓపెన్ చేయకుండా, పని ప్రారంభించకుండా ₹371కోట్లు ఆదరాబాదరాగా ఆత్రంగా డబ్బులను రిలీజ్ చేసి అక్కడ నుండి షెల్ కంపెనీలలోకి మార్చివేసి డబ్బులు కొట్టివేయడంలో చంద్రబాబు నాయుడు గారి దొంగతనం తేటతెల్లం అవుతోందా, లేదా? అయినా ఈ డబ్బులను కొంత ఆయన తమకు చందాలిస్తారనే తంతుతో ఈనాడు ఈ సభలో కొంతమంది సభ్యులు ఈవిధంగా గొడవ చేస్తున్నారని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, 2015, డిసెంబరు 5వ తేదీన ₹185కోట్లు, 2016 జనవరి, 29న ₹85కోట్లు, మార్చి11న ₹67కోట్లు మార్చి 31న ₹34కోట్లు మొత్తం ₹371కోట్లను కైంకర్యం చేసిన విధానం మనకు తెలుస్తోంది. ఇన్ని చేసిన చంద్రబాబునాయుడు గారు అరెస్టు అయితే, స్పెషల్ ఫ్లైట్‌లో ఒకాయన వచ్చి జగన్మోహన్‌రెడ్డి గారికి తెలియదేమో, చంద్రబాబునాయుడుగారు మౌఖిక ఆదేశాలిస్తారు తప్ప సంతకాలు పెట్టరు అని అన్నారు. ఒక్కసారి ఎం.ఎల్.ఏ గా గెలవాలి, కనీసం కార్పోరేటర్‌గా అయినా గెలిస్తే అసలు ఎవరు ఎక్కడ సంతకాలు పెడతారో తెలుస్తుంది.

మ.12:30

పదమూడు చోట్ల చంద్రబాబు నాయుడుగారు సంతకాలు చేశారు. స్కిల్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసినప్పటి నుంచి పదమూడు చోట్ల చంద్రబాబు నాయుడుగారు సంతకాలు చేశారు. అంకురార్పణ చేసినప్పటి నుంచి రూల్స్ పాటించకుండా, వాటిని ప్రక్కనబెట్టి, ''dispense the Finance Department protocol and release the amount'' అని స్వదస్తూరితో వారు పదమూడు చోట్ల సంతకాలు చేశారు. అంటే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అడ్డగోలు లెక్కలు అర్థం చెప్పేట్టుగా, అడ్డం చెప్పేట్టుగా, చివరకు ఐఏఎస్ అధికారులు ఎవ్వరు రూల్స్ చెప్పినా వాటిని ప్రక్కకు తోసేసి డబ్బు మొత్తాన్ని డిజైన్‌టెక్ సంస్థకు పంపించమని సాక్షాత్తు చంద్రబాబు నాయుడుగారు సంతకాలు చేస్తే, ఆ సత్యాన్ని ఎవ్వరూ ఒప్పుకోరు. అసలు సంతకాలే వారు చేయలేదని చెబుతారు. సీఐడీ అధికారులు చంద్రబాబునాయుడు గారిని మర్యాదగా తీసుకువచ్చి కూర్చోబెట్టి, పెట్టిన సంతకాలను చూపిస్తే కూడా ఒప్పుకోవడం లేదు. ₹371కోట్ల జనం డబ్బు ఇలా అలవోకగా హల్వా తిన్నట్టుగా అందరూ కలిసి తినేశారని సీఐడీ అధికారులు మాట్లాడితే, ''ఏమో, నాకు తెలియదు, గుర్తులేదు, మరచిపోయా'' అనే సమాధానాన్ని చెబుతున్నారు. ఎన్ని పర్యాయాలు అడిగినా అదే సమాధానం చెబుతారు. వాస్తవానికి అవన్నీ వినడానికి జూనియర్ ఎన్టీఆర్ సినిమాలో డైలాగుల్లాగా ఉన్నాయి తప్ప మరొకటి కాదు. చేసిన సంతకాలు వారివే కదా! కానీ నాకు తెలియదు, మరచిపోయా, గుర్తు లేదు అని మాత్రం చంద్రబాబు నాయుడుగారు చెబుతారు. కొన్ని వేల మందిని పోగేసుకుని వచ్చి నాగార్జున యూనివర్సిటీ ముందున్న ఖాళీ స్థలంలో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి అవాస్తవాలు చెప్పడం ఏమాత్రం తగదు. ప్రజల ఓట్ల ద్వారా రాజ్యాంగం కల్పించిన అవకాశాన్ని అమలుచేస్తానని వారు ప్రమాణం చేశారు. చేసిన

ప్రమాణాలను వారు తుంగలో తొక్కి ప్రజాధనాన్ని తినేయడానికి మార్గం ఎలా సుగమం చేశారని అడుగుతున్నాను.

చంద్రబాబు నాయుడుగారు నోట్లు లెక్కపెడుతున్నట్టుగా, బ్యాగు తెచ్చి హవాలా డబ్బు లెక్కబెడుతున్నట్టుగా రుజువు ఉందా, ఫోటోలున్నాయా, వీడియో ఉందా, డబ్బు చంద్రబాబు నాయుడుగారి ఖాతాకు బదిలీ అయినట్టుగా రుజువు ఉందా, ఆధారం ఉందా అని తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు మాట్లాడుతున్నారు. అలా మాట్లాడటం సమంజసమేనా అని వారొకసారి ఆలోచన చేసుకోవాలి. లంచం సొమ్ము కూడా ఫోన్‌పే, అకౌంట్లోకి ట్రాన్స్‌ఫర్‌చేసి తెచ్చుకోవాలన్నట్టుగా వారి వ్యవహారం కనబడుతోంది. దుర్మార్గంగా మాట్లాడి తప్పించుకోవాలని వారు ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవాలను ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్ చెబుతోంది. చంద్రబాబు నాయుడుగారికి వారి పీఎస్ శ్రీనివాస్ ద్వారా డబ్బు ముట్టిందని, అతనే ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు డిపోజిషన్ ఇచ్చాడు. అదే విధంగా కిలారి రాజేశ్ అనే వ్యక్తి కూడా అదే విషయాన్ని డిపార్ట్‌మెంట్ ముందు ఒప్పుకుంటే ఆ వాస్తవాన్ని వారు గ్రహించడం లేదు. డబ్బు తెచ్చి చిన బాబుకు ఇచ్చామని ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెబుతుంటే, దాన్ని ఒప్పుకోరు. అందుకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వ సంస్థ చంద్రబాబు నాయుడుగారికి నోటీస్ ఇచ్చిన మాట వాస్తవం కాదా! అదనంగా ఇంకేమి సాక్ష్యాలు కావాలి? ఎవరైనా నిద్రపోతే మనం లేపొచ్చు కానీ చంద్రబాబు నాయుడుగారు నిద్రపోతున్నట్టుగా నటిస్తున్నారు. చంద్రబాబు నాయుడుగారు దొంగ అనే విషయం వాళ్లకు తెలుసు. ఆ డబ్బు అందరూ కలిసి ఎలక్షన్ల సమయంలోనో, మరొక సందర్భంలోనో పంచుకుంటారనే విషయం కూడా తెలుసు. అన్నీ తెలిసి ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్ నోటీస్ ఇస్తే, వాస్తవాలను మరచి నోటీస్‌కు రిప్లై ఇస్తారు. రిప్లై కూడా చాలా చక్కగా ఇస్తారు. ''మీ ఆఫీస్ వేరు, మా ఆఫీస్ వేరు, మీకు మాకు సంబంధంలేదు'' అని చెబుతారు గానీ లంచం తినలేదని, తాను నికార్స్, నిక్కచ్చి అని, నాకెందుకు నోటీస్‌లు ఇస్తారని ఎదురు ప్రశ్నిస్తున్నారు. నోటీస్ కూడా వారి ఆఫీస్‌వాళ్లే ఇవ్వాలనే కోణంలో చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతున్నారు. తప్పు చేసిన ఏ విషయాన్నీ చంద్రబాబు నాయుడుగారు ఒప్పుకోరు.

స్కిల్ డెవెలప్‌మెంట్లో స్కాం జరగలేదని వారు పెట్టుకున్న ఏ ఒక్క స్లీడరూ మాట్లాడరు. కోట్లాది రూపాయలు ఫీజు క్రింద ఇచ్చి తీసుకువచ్చిన ఏ ఒక్క స్లీడర్ కూడా స్కిల్ డెవెలప్‌మెంట్లో అవినీతి జరగలేదు, స్కాం జరగలేదు, ప్రజాధనం దోచేయలేదని మాత్రం మాట్లాడరు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17A ప్రకారం గవర్నర్ గారి పర్మిషన్ తీసుకోలేదు, సెక్షన్ 409 ప్రకారం ఇది వర్తించదని మాట్లాడుతున్నారు తప్ప అసలు స్కామ్ జరగలేదు, నిజాయతీగా పనులు జరిగాయి, యువతకు శిక్షణ ఇచ్చామని చెబుతారు. నందమూరి బాలకృష్ణ గారు మాత్రం ఒకటి గ్రహించలేదు. వాళ్ల తండ్రిగారిని బావ గారు కస కస పొడిచేస్తుంటే ప్రక్కన ఉండి కత్తి అందించాననే విధంగా చెప్పే ఆయన ఇవాళ అవకాశం దొరికింది కదా అని పెద్దపెద్ద మాటలు చెబుతున్నారు. అవకాశం దొరికిందనే భావంతో బావగారిని లోపల వేయగానే వెళ్లి పార్టీ ఆఫీస్‌ను క్యాప్చర్ చేశారు, బావ గారి కుర్చీలో కూర్చున్నారు. సహజంగా ప్రతి

ఒక్కరూ ఒకటే చెబుతారు. మేం కూడా పార్టీ ఆఫీస్‌కు వెళ్లితే పార్టీ అధ్యక్షుడి కుర్చీ ఖాళీగా ఉన్నా సరే ఎవ్వరూ వెళ్లి కూర్చోరు. వెనుకో, ప్రక్క కుర్చీలోనో కూర్చుని మాట్లాడుకుంటారు. హోదా, మర్యాద, సంప్రదాయం కాబట్టి ఆవిధంగా ప్రవర్తించాలి. అట్లాగే సభలో ప్రతిపక్ష నాయకుడు, చంద్రబాబు నాయుడు గారి కుర్చీలో కూడా వారు సభకు రాకపోతే ఖాళీగా ఉంచాలే తప్ప ఎవ్వరూ కూర్చోరు. అట్లాగే మా పార్టీ ఆఫీస్‌లో కూడా జగన్మోహన్ రెడ్డి గారి కుర్చీ ఖాళీగా ఉంటుంది. ఎవ్వరూ కూర్చోరు, ఆయన వస్తే వారే కూర్చుంటారు. కానీ నందమూరి బాలకృష్ణ గారు మాత్రం వారి బావ గారు జైలుకు వెళ్లగానే వారి కుర్చీని ఆక్రమించారు.

ఇక్కడ సభలో కూడా బావ గారు కూర్చునే స్థానంలో కూర్చున్నారు. ఒకసారి కూర్చున్నారు, మరోవైపు అక్కడే నిల్చున్నారు. అక్కడ నిల్చుని రెండు లక్షల మందికి శిక్షణనిచ్చామని మాట్లాడుతున్నారు. రెండు లక్షల మందికి ఇచ్చిన శిక్షణ ఏమిటని మాత్రం చెప్పరు. శిక్షణ ఎప్పుడెప్పుడిచ్చారు? ఎవరో వ్రాసి ఇచ్చింది వల్లెవేయడం కాదు, సినిమాలో మాదిరి డైరెక్టరో, స్క్రిప్ట్ డైరెక్టరో మాటలు వ్రాసిస్తే బట్టీపట్టి వెంటనే కెమెరా ముందు మాట్లాడినట్టుగా కాదు. వాళ్లిచ్చిన రెండు లక్షల మందికి ఇచ్చిన శిక్షణ గురించి చెబుతాను. 2015 డిసెంబర్ నుంచి 2016 మార్చిలోపు ₹371కోట్లు దోచేసిన తరవాత మళ్లీ 2016లో ₹110కోట్లు స్కిల్ డెవలప్‌మెంట్ మీద ఖర్చు చేశారు. అలాగే 2017లో ₹94కోట్లు ఖర్చు పెట్టారు. 2018లో ₹155కోట్లు ఖర్చు పెట్టారు. ఆ డబ్బుతో శిక్షణ ఇస్తే ఇచ్చి ఉండొచ్చు, దాంట్లో వడ్రంగి పనో, ఇంకో దాంట్లోనో శిక్షణ పొంది ఉండొచ్చు లేదా ఆటోక్యాడ్, ఆటోక్యామ్ వంటి రెండు కోర్సుల్లో శిక్షణ పొందిన యువత ఉండొచ్చు. కానీ రెండు కోర్సులు బయట చేస్తే ₹3వేలు ఖర్చు అవుతుంది. ఏతావాతా చంద్రబాబు నాయుడుగారు చేసిందొక్కటే అని చెప్పాలి. సీమెన్స్‌లాంటి డొల్ల కంపెనీలను ఉద్ధరించడానికే అని చెప్పాలి. యువతకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని బూచిగా చూపించి కంపెనీలను ఇన్వాల్వ్ చేసి డబ్బు కొట్టేయాలి, టెండర్లు పిలిచి పనులు అప్పగిస్తే వచ్చే బఠానీలు చంద్రబాబు నాయుడు గారికి చాలవు. వారికి ఆకలి ఎక్కువగా ఉంది, దాహం ఎక్కువేస్తుంది. ప్రక్కన కొడుకు చేరాడు. ఇప్పుడు ఒక ప్యాకెట్ కాదు, రెండు ప్యాకెట్లు నింపాలి. దాని కోసం టెండర్ ప్రక్రియ పూర్తిచేయకుండా నిధులను దారి మళ్లించడం కోసమే దొంగ కంపెనీలు, డొల్ల కంపెనీలను సృష్టించి, దొంగ అగ్రిమెంట్లు, దొంగ ఎంఓయూలు చేసుకుని, అందరినీ ఇన్వాల్వ్ చేసి తప్పుడు పనులు చేసి ₹371కోట్ల ప్రజాధనాన్ని దిగమింగడానికి మాత్రమే కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం సంపూర్ణంగా చంద్రబాబునాయుడుగారు చేశారు. స్కిల్ డెవెలప్‌మెంట్ స్కామ్‌కు ప్రధాన పాత్రధారి వారే అనే విషయం తేటతెల్లమవుతున్నది. తద్వారా పేద, మధ్య తరగతికి చెందిన యువత ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద యువతకు నష్టం వాటిల్లింది. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ విద్యనభ్యసించే పేద యువతకు నైపుణ్యం నేర్పిస్తామనే పేరుతో మోసంచేసి వారి ఆశలను అడియాశలు చేస్తూ, వాళ్ల కన్న కలలను అడ్డంపెట్టి ఈరకంగా ప్రజాధనాన్ని దోచేయడమే కాకుండా అవాస్తవాలు చెబుతున్నారు.

అధ్యక్షా, ఇవాళ సీమెన్స్ కంపెనీ కూడా ఒక విషయం చెబుతోంది. ఒప్పందంతో సంబంధం లేదనే మాట సీమెన్స్ కంపెనీ యాజమాన్యం చెబుతోంది. డొల్ల కంపెనీ నిర్వాహకులు వికాస్ ఖన్వేల్కర్, సుమన్ బోస్ వంటి వారిని ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసి జైళ్లో ఉంచింది. ఇదివరకే గుప్తా అనే వ్యక్తిని అరెస్ట్ చేసి లోపలేశారు. స్కామ్ జరగకపోతే వాళ్లంతా ముద్దాయిలుగా ఎందుకు జైలుకు వెళ్లారు? వాళ్లెందుకు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు? స్కామ్ జరిగిందని ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎందుకు కేసు పెట్టింది?

అధ్యక్షా, ఇవాళ ఒక విషయం రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు సభలో రచ్చ చేసిన ప్రతిపక్ష సభ్యులకు కూడా చెప్పేదొక్కటే. ఇప్పటివరకు ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, జీఎస్టీ ద్వారా చంద్రబాబు నాయుడుగారు ఆడించిన పాత్రధారులందరూ జైలుకు వెళ్లారు. అసలు సూత్రధారి, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించిన చంద్రబాబు నాయుడుగారు జైలుకు వెళ్లాలా, వెళ్లనక్కర్లేదా అని వాళ్లనే మీద్వారా ప్రశ్నిస్తున్నాను. అందులో రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పు ఏమిటని వాళ్లను అడుగుతున్నాను. దొంగతనానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించి మొత్తం డబ్బును దోచేసి లబ్ధిపొందడమే కాకుండా ప్రజాధనాన్ని దోచేసిన చంద్రబాబు నాయుడుగారిని సీఐడీ అధికారులు అరెస్ట్ చేయడం నూరుశాతం సబబే అని చెబుతున్నాను. అలాగే లూఠీ జరిగిన విషయం ఇప్పటికే తేటతెల్లమైంది. జీఎస్టీ, ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇన్‌కంట్యాక్స్ మూడు డిపార్ట్‌మెంట్లు మూకుమ్మడిగా చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్కిల్ స్కాంలో అవినీతి, దోపిడీ జరిగింది, ప్రజాధనం లూఠీ జరిగింది, లూఠీ చేసిన డబ్బంతా చంద్రబాబు నాయుడుగారి పీఎస్ ద్వారా, కిలారి రాజేశ్ ద్వారా చంద్రబాబు నాయుడుగారికి అందినాయనే విషయాన్ని తేటతెల్లం చేసిన విషయం అందరికీ విదితమే. ఇవాళ ప్రతిపక్ష సభ్యులు గొడవ చేస్తూ ఒక విషయం చెబుతున్నారు.

మ.12:40

40ఏళ్ల ఇండస్ట్రీ, 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని అరెస్ట్ చేస్తారా అని మాట్లాడుతున్నారు. డేరాబాబా చౌదరి అని పంజాబ్‌లో ఒకాయన ఉండేవాడు. ఆయనకు కూడా వేల మంది శిష్యులు ఉండేవారు. ఆయనకు చాలా ఆశ్రమాలు ఉండేవి. ఆయన చాలా గౌరవింపబడేవాడు. చంద్రబాబు నాయుడు ఏవిధంగా అయితే సినిమా డైరక్టర్లను తీసుకువచ్చి రాజమండ్రి పుష్కరాల్లో తెరమీద నటించాలనే కోరికను తీర్చుకున్నాడో డేరాబాబా చౌదరికి కూడా సినిమాలో నటించాలనే కోరిక ఉండేది. నేరం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేస్తే ఎన్ని వందల మంది అడ్డుపడినా ఎలా ఆపగలరు? వ్యక్తుల కంటే, డబ్బు కంటే, మంది మార్బలం కంటే చట్టం, ధర్మం, న్యాయం చాలా బలమైనవి. డేరాబాబా చౌదరి ఏవిధంగా 20సంవత్సరాలు లోపల ఉండాలని రాసిపెట్టి ఉందో ఇతనికి కూడా కచ్చితంగా జరుగుతుంది. చట్టం, న్యాయం, ధర్మం బ్రతికి ఉన్నాయి. నూరు గొడ్లను తిన్న రాబందు రోజూ

దొరక్కపోయినా ఒక సరైన గాలివాన రావడంవల్ల నేడు ఆ రాబందు జైలులో పడిందని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రసారమాధ్యమాల ద్వారా, ప్రేరేపిత ఉద్యమాల ద్వారా ఇంతకు ముందు నా మిత్రుడు చెప్పినట్లు రెండు పేపర్లు, రెండు ఛానళ్లు ప్రదర్శిస్తున్న ఉద్యమాన్ని లెక్కచేయకుండా, ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా అమాయకులైన నిరుద్యోగులకు నైపుణ్యాలను నేర్పించి తద్వారా వారి జీవితాల్లో అభ్యున్నతిని కల్పిస్తామనే పేరుమీద ₹370కోట్లను దోచుకున్నవారిని విచారణ పూర్తిచేసి తప్పు చేసినవారికి, వారికి సహకరించినవారికి తగిన శిక్ష పడేలా చేయాలి. అంతేగాక, ఇంకా ఎన్ని రకాల స్కామ్‌లు చేశారో, ఎంత ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారో వాటన్నింటిపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుని నేరం చేసిన ప్రతి ఒక్కరికీ శిక్ష పడే విధంగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, కొద్దిరోజుల క్రితం జరిగిన ఒక సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కల్పించి వారికి ఉద్యోగాలిప్పించవలసిన బాధ్యతగల గత ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణల్లో భాగంగా జుడీషియల్ విచారణ జరుగుతోంది. నిన్న ప్రారంభమైన శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీ సభ్యులు చాలా అన్యాయంగా ప్రవర్తిస్తూ చంద్రబాబు నాయుడుగారి అరెస్ట్ అన్‌కండిషనల్‌గా విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నారు. ఆయన అరెస్ట్‌ను మనం అన్‌కండిషనల్‌గా ఎలా విత్‌డ్రా చేసుకోగలం? ఆ కేసు కోర్టు పరిధిలో ఉంది. చట్టం తన పని తాను చేసుకుంటుంది. అన్‌కండిషనల్‌గా విత్‌డ్రా చేయాలని 70సంవత్సరాల వయస్సు గల సభ్యుడు కూడా ప్లకార్డు పట్టుకుని వస్తున్నారు. ప్రతిపక్షపార్టీ సభ్యులంతా మీ పోడియం వద్దకు వచ్చి టేబుల్‌పై ఉన్న గ్లాసులు, బాటిల్, అద్దం పగులగొట్టడం మొదలైన పనులు చేస్తున్నారు. వాస్తవానికి ఆ కేసు కోర్టులో ఉన్నా, ఆ అంశంపై సభలో చర్చిద్దామని నిన్నటి నుంచి అడుగుతున్నా వారు సహకరించడం లేదు. వారికి ఇవ్వవలసిన సమయం కంటే ఇంకా ఎక్కువ సమయం కూడా తీసుకుని ప్రభుత్వానికి ఏమి చెప్పదలచుకున్నారో చెప్పమనండి, ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉందని చెబుతున్నా, సభ ప్రారంభం కాగానే సభలో గందరగోళం సృష్టించడం, సభ నుంచి వారికి వారే బయటకు వెళ్లిపోవడం చేస్తున్నారు. వాస్తవానికి నేడు సభలో ఎక్కువ అల్లరి చేసి విజిల్స్ వేసిన ముగ్గురు శాసనసభ్యులను సస్పెండ్ చేయడం జరిగింది. మిగిలిన సభ్యులను సస్పెండ్ చేయకపోయినా వారంతట వారే బయటకు వెళ్లిపోయారంటే సభలో చర్చించాలనే ఉద్దేశం వారికి ఏమాత్రం లేదు. ఎందుకంటే, వారి ఆత్మ గురించి వారికి కూడా తెలుసు.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు ఎంతో మేధావి, ఆయన ఎక్కడా దొరకడని ప్రతిపక్షపార్టీ సభ్యులంతా భావిస్తారు. ఆయన తప్పు చేయడని కాకుండా ఆయన ఎక్కడా దొరకడనేది వారి

ఆలోచన. కోర్టులో విచారణ జరుగుతుండగా ట్రయల్ జడ్జిపై కూడా వారి మీడియా, సోషల్ మీడియా విమర్శిస్తోంది. న్యాయస్థానంపై గౌరవం ఉండాలని వారు వేరే వారికి నీతులు చెబుతారు. ఆ నీతులు వారికి మాత్రం వర్తించవు. రూల్స్ గురించి వారు మనకు ఏమి చెబుతారో వాటిని ఏనాడూ వారు పాటించరు. నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి విషయంలో ఏమి జరిగిందో శాసనసభ్యులకు, రాష్ట్ర ప్రజలందరికీ నిజానిజాలు తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వానికుంది. వాటన్నింటినీ సవివరంగా point by point ఈ సభ ద్వారా ప్రజలందరికీ నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అసలు నైపుణ్యాభివృద్ధి ఎవరి కోసం? Demographic dividend, ఇతర దేశాలతో పోల్చుకుంటే 20 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వరకు వయస్సు కలిగిన జనాభా భారతదేశంలో ఎక్కువగా ఉంది. చదువుకున్న నిరుద్యోగులకు, డ్రాపౌట్స్ కోసం ఉద్యోగాల కల్పన, దేశ ఆర్థికాభివృద్ధికి వారు తోడ్పాటు అందించడం కోసం నైపుణ్యాభివృద్ధి చాలా ముఖ్యమైన అంశం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు our State is one of the best States in our country అని గర్వంగా చెప్పుకోవచ్చు. వచ్చే సంవత్సరానికి వాటి ఫలితాలను అందరూ చూస్తారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కోసం at minimal cost మన ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో మరోసారి మనం చర్చించుకోవచ్చు.

అధ్యక్షా, నైపుణ్యాభివృద్ధి చదువుకున్న వారికి, విద్యను మధ్యలోనే ఆపేసిన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పించడం కోసం అందించవచ్చు. నేడు కంప్యూటర్ వాడకం చాలా కామన్ అయిపోయింది. గతంలో డిజైన్ అనేది ఒక పేపర్‌పై పెన్ను, పెన్సిల్‌తో సైడ్ వ్యూ, టాప్ వ్యూ, ఫ్రంట్ వ్యూ అనే dimensions గీసేవాళ్లం. ఇప్పుడు ఆ డిజైన్ కంప్యూటర్ ద్వారానే చేయడానికి అవకాశముంది.

మ.12:50

సహజంగా మనం వాడుతుండేది Computer-Aided Design (CAD), Computer-Aided Manufacturing (CAM) and Computer-Aided Engineering (CAE) త్రీడీ అంటే మూడు Dimensions నుంచి చూడగలగడం. అదే విధంగా Computer Aided Manufacturing. అందులో Nx CAD, LMS, Product Lifecycle Management (PLM), Programmable Logic Controller(PLC), SCDA ఇవన్నీ సహజంగా మనం వాడుతున్న ఇంజనీరింగ్ డిజైన్‌కు సంబంధించిన ఇష్యూస్. వీటన్నింటినీ సీమెన్స్ కంపెనీ ఒక్కటే కాదు ఇంకా వివిధ కంపెనీలు ప్రొవైడ్ చేయగలవు. ప్రపంచవ్యాప్తంగా వందల కంపెనీలు ఉన్నాయి. అందులో సీమెన్స్ కంపెనీ ఒకటి.

ఈ కోర్సులన్నీ పాలిటెక్నిక్, ఐటిఐ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు నేర్చుకొని వారు చేసే పనిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటుంటారు. ఇది చాలా చాలా Extraordinary, Specialగా ఉంది, ఇది ఎక్కడా దొరకదు అనేది ఉండదు. ఒక కంపెనీ తప్ప మరొక కంపెనీ దగ్గర దొరకదు అనేది ఉండదు. ఈ చెప్పబడిన కోర్సులన్నీ చాలావరకు విద్యార్థులు అంతర్జాలంలో కూడా ఉచితంగా చదువుకుని నేర్చుకోవచ్చు.

ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు స్థాపించారు, ఏమి జరిగిందనేది మనం చూడాలి. Skill Development Entrepreneurship and Innovation Department గత ప్రభుత్వం తేదీ.25-02-2015న ఏర్పాటు చేసింది. ఆ తరవాత జీవోఎంఎస్ నం.3ను జారీచేసి, హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ నుండి విడదీసి ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. ఆ తరవాత జీవోఎంఎస్ నం.4ను జారీచేసింది. ఆ విషయం తరవాత చెబుతాను.

సీమెన్స్ కంపెనీ కార్యకలాపాలకు సంబంధించి ఏవిధంగా డబ్బులు ఇవ్వాలనేది ఆ జీవోలో చెప్పబడింది. ఆ తరవాత తేదీ.30-06-2015న ఒప్పందం చేసుకోవడం జరిగింది. సీమెన్స్, డిజైన్‌టెక్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మధ్య tri-partite agreement జరిగింది. We cannot call it an MoU or Agreement, we can only call it fraudulent MoU or Agreement. నిజంగా ఇది ఒక తప్పిదమైన ఒప్పందం. ఎందుకు తప్పిదమంటున్నాననేది తరవాత చెబుతాను. ఆ తరవాత కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయి.

ఈ ప్రాజెక్ట్ నిర్మాణం ఏవిధంగా చేపట్టారంటే ఇందులో ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క క్లస్టర్ క్రింద ప్రధానమైన కాలేజి ఒకటి, మరో ఐదు ఇన్‌స్టిట్యూట్స్ పనిచేస్తుంటాయి. ఆరు క్లస్టర్ల పరిధిలో 30 ఇన్‌స్టిట్యూట్స్ ఉంటాయి. ఆరు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుతోపాటు మరో నాలుగు ఇన్‌స్టిట్యూషన్స్ అదనంగా ఏర్పాటుచేశారు. ఒరిజినల్ ప్లాన్‌లో 30+6=36. ఇందులో వీళ్ల డిజైన్ ఏమంటే ఒక్కొక్క క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ₹546కోట్లు ఖర్చవుతుంది, ఆరు క్లస్టరకు ₹3,281కోట్లు. ఇందులో వాళ్ల ప్రపోజల్ ఏమంటే 90 శాతం సీమెన్స్ కంపెనీ గ్రాంట్-ఇన్-ఎయిడ్‌గా ఇస్తుంది. అంటే ఉచితంగా ఇస్తారు. 10 శాతం మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఒక్కొక్క క్లస్టర్ ₹546 కోట్లకు గాను, ₹491 కోట్లు సీమెన్స్ కంపెనీ మనకు ఉచితంగా ఇవ్వాలనీ, ₹55 కోట్లు మాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. ఇది fundamental flaw. ఈ ఒప్పందమే తప్పిదమని స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే అసలు సీమెన్స్ కంపెనీ ముందుకు వచ్చి ఇటువంటి అగ్రిమెంట్ మాకు లేదు అని చెప్పింది.

90శాతం, 10శాతంతో మేము ఒప్పందం చేసుకోలేదు, ఒకవేళ ఎవరైనా చేసుకుని ఉంటే కూడా అది మాకు సంబంధించినది కాదన్నారు. సీమెన్స్ ఇండియా ఎండీ కొన్ని తప్పులు చేశారు కాబట్టే మేము

ఆ ఎండీని తొలగించాము, అతను ఏమైనా చర్యలు చేసి ఉంటే మాకు సంబంధం లేదని చెప్పడం జరిగింది. ప్రస్తుత సీమెన్స్ కంపెనీ ఎండీ నుంచి సెక్షన్ 164 సీఆర్‌పీసీ స్టేట్‌మెంట్ రికార్డు చేయడం జరిగింది. 164 స్టేట్‌మెంట్ అంటే ఒక మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇవ్వడం, ఇది ఒక ముఖ్యమైన భాగం. ఈరోజు sequence of events చూసి పరిశోధన స్టార్ట్ చేయడం జరిగింది. వాళ్ల వాదనేమంటే ఈ ప్రభుత్వం ఏదో ఉద్దేశపూర్వకంగా చంద్రబాబునాయుడు గారిని ఇబ్బంది పెట్టాలని investigation, arrest చేయడం జరిగిందంటున్నారు, ఇది ముమ్మాటికీ తప్పు.

ఎందుకు తప్పంటున్నానంటే, ఆగస్ట్ నెల 2017న మొట్టమొదటి సారిగా Director General of GST, Pune, వారి విధినిర్వహణలో భాగంగా కొన్ని కంపెనీలను విచారిస్తుండగా, ఈ డొల్ల కంపెనీలు దొరికాయి. ఆ విచారణలో తెలిసిందేమంటే వచ్చిన డబ్బులు వేరే ఎక్కడికో ఒక మార్గానికి వెళ్లాయని బయటపడింది. ఆయా కంపెనీలపై ఆదాయపన్ను శాఖ కూడా పరిశోధన చేయడం జరిగింది. రాష్ట్రానికి మంచి జరగాలని కోరుకుంటున్న, అక్కడున్న, మన రాష్ట్రానికి చెందిన వ్యక్తి మన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ఉత్తరం రాయడం జరిగింది. దానిని విజిల్ బ్లోయర్ అంటారు. ఎవరైతే ఇటువంటి సమాచారాన్ని అందజేస్తారో అటువంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

Allied Computers International (Asia) Limited, Securities and Exchange Board of India (SEBI) వాళ్లకు మొట్టమొదటి సారిగా తేదీ.07-08-2017న దొరకగా, వారు Director General of GSTకి సమాచారం అందించారు. Director General of GST investigation చేసి, అందులో గుర్తించబడిన కొన్ని కంపెనీలకు తేదీ.28-02-2018న నోటీసులు ఇచ్చారు. అందులో Skillar Enterprises India Private Limited known as PVSP, IT Skills Project Private Limitedకు ఆ తరవాత Design Tech Systems Limitedకు Director General of GST తేదీ.28-02-2018 నోటీసు ఇవ్వడం జరిగింది. ఆ తరవాత మనకు తెలిసిన వాళ్లు ఏమని రాశారంటే ..

(గౌరవ సభాపతి అనుమతితో సభలోని ఎల్ఈడీ తెరపై Incident Report No.22/ST2017-18, File No.DGCE/PRU/INT 42ను ప్రదర్శించారు)

Director General of GST Intelligence, Skiller Enterprises Private Limited, Design Tech Systems Limitedకు నోటీసులు పంపించింది. ఈ డిజైన్‌టెక్ పదం రాబోయే ప్రసంగంలో చాలా సార్లు వాడబడుతుంది. ఎందుకంటే అప్పటి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ under the instructions of the then Chief Minister Chandrababu Naidu గారు ఈ కంపెనీనే అగ్రిమెంట్‌లోకి తీసుకువచ్చారు. ఆ తరవాత ఒక విజిల్ బ్లోయింగ్ జరిగింది. మన రాష్ట్రం మీద అభిమానం ఉన్న కొంతమంది మనకు సమాచారాన్ని అందించడం జరిగింది.

ఇటువంటి డొల్ల కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన డబ్బులను దొంగతనం చేయడం జరిగిందని తేది.14-05-2018న రాయడం జరిగింది. Addressed to the Director General, Anti Corruption Bureau, Government of Andhra Pradeshకు లేఖ రాయడం జరిగింది. అయితే Whistleblowers Protection Act ప్రకారం వారి వివరాలు ఉంచుకోకూడదు కాబట్టి, తొలగించడం జరిగింది. అందులో Skiller Enterprises India Private Limited, Design Tech Systems Limited, Mukhul Agarwal, Allied Computers International (Asia) Limited, Patric Info Services Private Limited, IT Smith solutions Private Limited వంటి డొల్ల కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన డబ్బులు దొంగిలించాయంటూ తెలియజేయడం జరిగింది.

మ.01:00

స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఈ పరిశోధనంతా పూర్తిచేసిన తరవాత 09-12-2021న సీఐడీ ఇక్కడ కేస్ రిజిస్టర్ చేసింది. తరవాతి పరిణామాలలో భాగంగా కొంత మందిని విచారించారు, కొందరిని అరెస్టు చేశారు, కొందరు ముందుగానే యాంటిసిపేటరీ బెయిల్ కూడా తెచ్చుకున్నారు. వారిలో Dr. K. Lakshmi Narayana, the then Director of Andhra Pradesh State Skill Development Corporation (22-10-2021), Nimmagadda Venkata Krishna Prasad, Special Officer to the then Secretary, SDND Department, Skill Development on 09-05-2022, Suresh Goyal, Delhi, Chartered Accountant (11-04-2022), Manoj Kumar Jain, New Delhi, Chartered Accountant (15-05-2022), Yogesh Gupta, New Delhi, Shares Trading Business (11-04-2022), Savan Kumar, Tularam Jaju, Shares Trading Business, Mumbai (01-05-2022) బెయిల్ తీసుకున్నారు. ఇదంతా chronology of investigation. Security and Exchange Board of India 2017, Director General of GST Intelligence 2018, పుణేలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంచి కోరిన whistleblowers మనల్ని అలర్ట్ చేయాలని 2018లో దీని గురించి ముందుగానే మనకు తెలియపరిచారు. అప్పటి నుండి 2023 వరకు సెంట్రల్ గవర్నమెంట్‌కు చెందిన సెబీ, జీఎస్టీ ఇంటెలిజెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి సంస్థలు మనకు తప్పు జరిగిందని చెప్పిన తరవాత ఇన్వెస్టిగేషన్ చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా, లేదా? ఐదు నుండి ఆరు సంవత్సరాలు ఇంత మందిని విచారించారు. అరెస్టు చేసిన వారిలో Soumendra Shekar Bose (18-01-2022), Vikas Vinayak Khanvelkar (18-01-2022), Mukul Chandra Agarwal (18-01-2022), Sirish Chandrakanth Shah (20-01-2022), Bipin Kumar Sharma (10-11-2022), Neelam Sharma (10-11-2022), Ganti Venkata Satya Bhaskar Prasad, Noida (09-03-2022). వీరందరినీ విచారించిన తరవాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇన్వెస్టిగేషన్ చేయాల్సిన బాధ్యత ఉందా, లేదా? వారికి కళామందిర్‌లో సన్మానం చెయ్యాలా? వాళ్ళు ఏమి ఆశిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇన్ని కేంద్ర సంస్థలు విచారించిన తరవాత అగ్రిమెంట్‌లో ఎంటరైన సౌమేంద్ర బోస్‌ను, డిజైన్‌టెక్ తరఫున అగ్రిమెంట్‌లో ఉన్న ఖన్వేల్కర్‌ను, స్కిల్లర్ ఎంటర్‌ప్రైజెస్ తరఫున పేమెంట్ తీసుకున్న చంద్ర అగర్వాల్, సురేశ్ గోయెల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఈడీ, డీజీ జీఎస్టీ ఇంటెలిజెన్స్, సెబీ చర్య తీసుకుంటే మనం కళ్ళు మూసుకుని ఉండాలా? మీ దగ్గర

దొంగతనం జరుగుతోంది చూడండి, జాగ్రత్త పడండి అని తెలియజేస్తే దాన్ని పక్కనపెట్టేయాలా? ఇదేనా వారి కోరిక. వారినేమీ అనకుండా వీలైతే అవార్డు, రివార్డు ఇచ్చి చంద్రబాబు నాయుడుగారికి సన్మానం చేయాలని వారికి కోరికగా ఉన్నట్లుంది. ఎంత అన్యాయం. ఇందులో భాగంగా మనం ఇన్వెస్టిగేషన్ చేయవలసి వచ్చింది.

The order of procedure is August 2017 Director General of GST Intelligence, 2018 Whistle Blowing, Regular Enquiry DGACP 2018, Income Tax Department, Pune 2018, మరో ముఖ్యమైన అంశం సీమెన్స్ కంపెనీ వారే జర్మనీ నుండి, అప్పటి ఎండీ సౌమేంద్ర బోస్ తప్పు చేశారని ఆయన యాక్టివిటీస్ మీద 2019లోనే అంటే మన ప్రభుత్వం రాక ముందు నుండే ఇంటర్నల్ ఎంక్వైరీ చేస్తున్నారు. డీజీ, జీఎస్టీ, పుణే 2021లో ఏపీఎస్‌డీఆర్‌ఐకి మెయిల్ పంపించిన తరవాత 2021లో forensic audit చేయగా 06-02-2021న రిపోర్ట్స్ వచ్చాయి. ఎన్నో సంఘటనలు జరిగిన తరవాత ఈరోజు ఇన్వెస్టిగేషన్ ఫైనల్ స్టేజ్‌కు వచ్చింది. మేము చెయ్యలేదు, మాకు సంబంధం లేదు, అన్యాయంగా మమ్మల్ని సతాయిస్తున్నారని చెబుతున్నారు. సీఐడీ స్టెప్-బై-స్టెప్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించింది. ప్రొసీజర్, రూల్ ఫాలో కాకుండా చాలా తొందరగా ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఫార్మ్ చేశారు. కార్పొరేషన్ ఫార్మ్ చెయ్యడానికి కేబినెట్ అప్రూవల్ తీసుకోవాలి. అవేమీ లేకుండా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా పాస్ చేశారు. అప్పటి ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ అజేయ కల్లంగారి నోటింగ్స్ ఉన్నాయి. అందులో 35వ పాయింట్‌లో చివరి లైనులో creation of new Corporations requires Cabinet approval. అక్కడ ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీగారి సంతకంతోపాటు కింద చంద్రబాబు నాయుడిగారు సంతకం కూడా ఉంది. ముఖ్యమంత్రిగా సంతకం పెట్టే ముందు చూసుకుని, బిజినెస్ రూల్స్ ఫాలో కావలసిన బాధ్యత ఉంది. తనకు నచ్చిన వ్యక్తులను ప్రైవేటుగా నియమించుకున్నారు. అది తప్పని అనను కానీ ఇంత ముఖ్యమైన, వందలాది కోట్లు ఖర్చు చేయవలసిన బాధ్యతాయుతమైన పదవిలో సహజంగా బ్యూరోక్రాట్లను నియమించుకుంటారు కానీ ప్రైవేటు వ్యక్తులను నియమించుకోరు. Ganta Subba Rao appointed as Managing Director and CEO from October 2014 to 2016, subsequently appointed as Ex-Officio Secretary to Chief Minister for Higher Education from 2014 to 2015, Secretary to Skill Development Department from January, 2015 to October, 2015, Ex-Officio Secretary to Chief Minister from January, 2015 to October, 2015. ఇలా తనకు నచ్చిన ప్రైవేటు వ్యక్తిని కీలక పదవులలో నియమించారు. ప్రతి ఒక్కరూ ₹371కోట్లు అంటున్నారు కానీ మనం గమనించవలసినది ₹371కోట్లకు కానేకాదు ₹3,281కోట్లు. ₹3,281కోట్లలో 90 శాతం గ్రాంటు వాళ్ళు 10 శాతం ప్రభుత్వం పెట్టాలి. వాళ్ళు పెట్టవలసిన మూడు వేల కోట్లు. ఈరోజు ఎవరైనా సులభంగా వచ్చి నేను చాలా మంచి వ్యక్తిని, నా దగ్గర చాలా కెపాసిటీ ఉంది, నేను కన్సల్టింగ్ చేస్తాను, నా విలువ రోజుకు కోటి రూపాయలు, కానీ మీ మీద నాకు చాలా అభిమానం ఉంది కాబట్టి 99 శాతం డిస్కౌంట్ ఇస్తాను, రోజుకు లక్ష రూపాయలిస్తే చాలంటే అందులో ఏమైనా అర్థం, వాలిడేషన్ ఉందా. ఈరోజు ఇన్ని రకాల కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా ఇదే చదువు చెబుతుండగా, ఇన్ని వందల కంపెనీలు

ప్రపంచవ్యాప్తంగా దొరుకుతుండగా, ఇంటర్నెట్‌లో ఫ్రీగా కొన్ని సేవలు దొరుకుతుండగా మూడువేల కోట్ల ఎస్టిమేషన్ ఏవిధంగా వేశారనేది సీఐడీ పరిశీలించింది.

మ.01:10

(సభలో స్క్రీన్‌పై Power point presentationలో జీవోను, అగ్రిమెంట్‌ను చూపిస్తూ)

తరవాత ₹3,071కోట్లు వెంటనే హడావిడిగా విడుదల చేయడం జరిగింది. దీనిలో fundamental difference ఒకటి ఉంది. జీవో నం.4, జూన్, 2015లో విడుదల చేశారు. అందులో క్లియర్‌గా 2nd Page, Point No.3, 'B' to establish 6 Siemens clusters each costing ₹546.84crores with the Government Contribution being limited to 10 per cent of the cost. అది అసలు జీవో. దానికి subsequentగా ఒక జీవో అమలుచేయడానికి ఒక MoU what we can call ఒక అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ అగ్రిమెంట్ పేజీ నం.6లో పాయింట్ "డి"లో in consideration of the above obligations agreed to be undertaken by Siemens India Software and Design Tech, AP Skill Development Corporation shall ensure that the total sum of ₹330 crores exclusive of applicable taxes which shall be paid by the Government of AP. చాలా స్పష్టంగా, సింపుల్‌గా ₹330కోట్లు ఇవ్వాలని ఉంది. ఈ ప్రోగ్రామ్ బేస్ జీవో నం.4. దానిని అమలుచేయడానికి వచ్చిన MoUలో 90శాతం, 10శాతం, ₹3,000కోట్లు లేదు. క్లియర్‌గా ₹330కోట్లు ఉంది. దీనితో మనకు ఏమి అర్థం అవుతుంది? ప్రభుత్వం డబ్బులు బయటకు తీసుకోవడానికి ఒక దానిని సృష్టించి ఎక్కువ ఖర్చు చేసి దీని విలువ ₹3,300కోట్లు అని చెప్పి అందులో 90శాతం వస్తుందని సృష్టించి మనం 10శాతం మాత్రమే పెడుతున్నామని చెప్పి తద్వారా టెండర్లు వేయకుండా నామినేషన్ బేసిస్‌పై ₹370కోట్లు ఇవ్వడానికి ఒక ప్లాన్ చేశారు. ఇంతవరకూ MoUలో ఉన్నది ₹330కోట్లు. ప్రభుత్వంలో దేనికైనా టెండర్లు వేస్తారు. ఏ వస్తువైనా దాని విలువ ఎంత? ఎంత తక్కువకు వస్తుందనేది టెండర్ ద్వారా నిర్ణయించుకోవడానికి ఉంటుంది. వారు టెండర్లు నివారించడానికి కథ సృష్టించారు. ఆ కథలో ₹3,300కోట్లు ఒక అమౌంట్ ఉంది. ₹330కోట్లు డ్రా చేయడానికి సింపుల్‌గా ఉంది. ఈ MoUలో ఇంకా ఎన్నో తేడాలు ఉన్నాయి, అది తరవాత మాట్లాడతాను.

అధ్యక్షా, అప్పటి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడుగారు, అందరూ కలసి టెండర్లు పిలవకుండా ₹330కోట్లు బయటకు ఎలా తీసుకోవాలనేది అలోచించి దానికి సీమెన్స్ అని పేరు పెట్టారు. సీమెన్స్ అంటే పేరున్న జర్మనీ కంపెనీ అని ఆ పేరు చెబితే సరిపోతుందని ఇంతకు ముందు గౌరవ సభ్యులు నానిగారు చెప్పినట్లుగా వారిని చూసి సీమెన్స్ కంపెనీ వారు వచ్చారని... చేసేదే తప్పు. ఇది దొంగతనంతో సమానం ఆ దొంగతనంలో కూడా క్రెడిట్ తీసుకోవడం వారిని చూసి సీమెన్స్ కంపెనీ రావడం. ప్రతి సంక్షోభంలో అవకాశం వెతుక్కోవడం. దీనిలో ₹3,300కోట్లు ఒక సృష్టి. ఆ సృష్టిలో కూడా నన్ను చూసి పెడుతున్నారనడం ఆయన సొంత తెలివితేటలా లేక ఎవరైనా ఇచ్చిన సలహానా అనేది

అర్థంకాదు. తరవాత ఎక్కడా స్టడీ చేయలేదు. వాళ్లు చేసిన దానిలో టెండర్లు లేకుండా డబ్బులు ఎలా తీసుకోవాలనేది కనిపిస్తుంది. దీనిలో సీమెన్స్ పేరు వాడుకున్నారు. సీమెన్స్ వారు ఇది మాకు సంబంధించిన ప్రోగామ్ కాదని చెప్పారు. ఇంత గందరగోళం జరిగితే మనం విచారించవలసిన బాధ్యత ఉందా, లేదా? అసలు ₹3,280కోట్లు ఎక్కడ? ₹370కోట్లు ఎక్కడ? సీఐడీ పరిశోధనలో ఎంవోయూలో ఎన్నో తేడాలు కనిపించాయి.

అధ్యక్షా, సీమెన్స్ సాఫ్ట్‌వేర్‌కు ఎండీగా సౌమేంద్రబోస్ ఉన్నారు. ఒక discrepancy సుమన్‌బోస్ అని సంతకం ఉంది. ఆయన పేరు సౌమేంద్రబోస్ అని గుజరాత్‌లో సంతకం పెట్టారు. మన దగ్గరకు వచ్చేసరికి సుమన్‌బోస్ అని సంతకం పెట్టారు. ఒక వ్యక్తి ఒక కంపెనీలో ఎండీగా పనిచేసినప్పుడు తను పేరు మార్చి వేరే వేరే సంతకాలు పెట్టిన దాఖలాలు ఎక్కడైనా ఉంటాయా? అది మనం గమనించవలసిన అవసరం ఉంది. అదే విధంగా పేజి నం.2లో పూర్తిగా పైన The agreement is executed on this __03 of June, 2015. అంటే దానిలో తేది లేదు. ఎక్కడైనా అగ్రిమెంట్‌లో తేది లేకుండా చూశామా?

Page No.6

Point D: In consideration of the above obligations agreed to be undertaken by Siemens India Software and Design Tech, AP Skill Development Corporation shall ensure that total of ₹330 crores etc. The amount that has been sanctioned vide Letter No. Nil Dated Nil

అందులో లెటర్ నంబరు లేదు, తేది లేదు. కానీ వారు మాత్రం మేము ఏ తప్పు చేయలేదని ఊరికే ఇబ్బంది పెడుతున్నారని చెబుతున్నారు. వారికి సమాధానం ఏమి చెప్పగలుగుతాము! నిజంగా పడుకున్న వారిని నిద్రలేపచ్చుగానీ, ఎవరైనా నిద్ర నటిస్తే ఎలా లేపుతారు?

అధ్యక్షా, Last pageలో entire agreement కింద In witness, thereof, hereof, the Siemens Industries Software India Private Limited, Design Tech Systems Limited and AP Skill Development Corporation on behalf of Government of AP has executed those presently in manner hereunder mentioned on the___ day of _____ at _____. అంటే ఏరోజు అనేది లేదు, ఆ తరవాత ఏ నెల అనేది లేదు, తరవాత ఎక్కడనేది లేదు. పేజీలో కింద విట్‌నెస్ దగ్గర కూడా ఏమీ లేదు. రెండు విట్‌నెస్‌లు ఖాళీగానే ఉన్నాయి. కానీ వారు చెప్పేది మాత్రం మేము ఏ తప్పూ చేయలేదు. అనవసరంగా మా మీద కేసులు పెట్టారని అంటున్నారు. మనం కేసులు పెట్టామా? పుణెలో కేసులు పెడితే అది కూడా మనమేనా? Enforcement Directorate కేసు పెడితే అది కూడా మనమేనా? సెబీ కంప్లైంట్ ఇస్తే అది కూడా మనమేనా? 2017లో పుణె వెళ్లి అక్కడ నుండి మనం కేసు పెట్టించామా? సౌమేంద్రబోస్‌ను, ఖన్వేల్కర్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అది కూడా మనమే చేశామా? ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారు. మాట మాట్లాడితే నా మీద బురదజల్లుతున్నారని ఇంగ్లీష్‌లో You are throwing mudslinging on me అంటున్నారు. ఇది అందరికీ ఎందుకు అవసరముంటుంది. మూడవ పార్టీ PVSP & Skillar. ఒరిజినల్‌గా పేరు తీసుకున్నది సీమెన్స్. కానీ

ఇప్పుడు సీమెన్స్ నాకు సంబంధమే లేదన్నారు. ఇది పోయింది. డిజైన్‌టెక్ వచ్చింది. దానిలో ఖన్వీల్కర్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఖన్వీల్కర్ అయినా చేశారా? లేదు. PVSP IT Skills Project Private Limited also called Skillar Enterprises India Private Limited. అగ్రిమెంట్‌లో చేయాల్సిన బాధ్యత సీమెన్స్‌పై ఉందని క్లియర్‌గా ఉంది. ఇదిపోయి డిజైన్‌టెక్ వచ్చింది. ఇది ప్రభుత్వానికి సమాచారం లేకుండా పర్మిషన్ తీసుకోకుండా స్కిల్లర్ అనే కంపెనీకి ఇచ్చారు. డిజైన్‌టెక్ ఒక డొల్ల కంపెనీ, ఆ డొల్ల కంపెనీ స్కిల్లర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఇంకొక డొల్ల కంపెనీకి ఇస్తుందా? దానిని 2018లో Director General of GST Intelligence, Pune పరిశీలించింది. అది కూడా అప్పుడు మనమే చేయించామా అధ్యక్షా?

మ.01:20

అధ్యక్షా, వారు చెప్పేదానిలో ఏమైనా అర్థముందా? పేమెంట్స్ చూస్తే 05.12.2015న హుటాహుటిన ₹185కోట్లు, 29.01.2016న ₹85కోట్లు, 11.03.2016న ₹67కోట్లు, అదేవిధంగా 31.03.2016న ₹34.25కోట్లు అంటే మొత్తంగా ₹371.21కోట్లు కేటాయించారు. 2015-16న మొత్తం డబ్బులు డ్రా చేస్తే ప్రాజెక్టు మాత్రం మార్చి 2018కి పూర్తయ్యింది. అది ఎంతవరకు పూర్తయ్యింది, అందులో ఏముందనేది కూడా చెబుతాను. అదొక సెపరేట్ విభాగం ఉంది. వీళ్ళ గురించి చెప్పాలంటే మెడికల్ స్టూడెంట్స్ మానవ శరీరంలో ఒక్కో అవయవం గురించి అధ్యయనం చేసినట్లు ఉంది. డిజైన్‌టెక్ కంపెనీ పని చేయడానికి మెసర్స్ స్కిల్లర్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సబ్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. ఏపిఎస్ఎస్‌డిసితో డిజైన్‌టెక్ ఎంఓయూ కుదుర్చుకున్న నెల తరవాత స్కిల్లర్ కంపెనీ ఏర్పాటయ్యింది. అలా ఏర్పాటైన కంపెనీకి ₹371కోట్లు కేటాయించారు. ఫోరెన్సిక్ ఆడిట్‌లో సీఐడీ చెప్పిందేమంటే అసలు సంతకం పెట్టిన సౌమేంద్రశేఖర్ బోస్, సుమన్‌బోస్ ఇద్దరూ ఒకటే అయితే వారి సంతకాలు వేరే ఉన్నాయి, ఒకే వ్యక్తి పేరు మార్చుకుని పెట్టాడని చెప్పారు. స్కిల్లర్ కంపెనీ ఒక డొల్ల కంపెనీ, దానిని ఏర్పాటు చేసిన ఉద్దేశం డబ్బులు దొంగతనం చేసేందుకు అనేది అర్థం అయ్యింది. అయితే మొత్తం మీద వారేమంటారంటే *Prima-facie* and reportedly it appears that Design Tech and Siemens diverted the funds worth ₹241,78,61,508/- by giving subcontract to the alleged Shell Company- Skillar Enterprises India Private Limited (formerly known as PVSP IT Skills Project Private Limited) who reportedly issued the invoices without providing any services. అంటే ₹241కోట్లు ఎటువంటి పని చేయకుండా దొంగిలించారు అనేది వారిచ్చిన రిపోర్టు సారాంశం.

అధ్యక్షా, ఆ తరవాత పెల్ డొల్ల కంపెనీల గురించి సీఐడీ ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా చేయడం జరిగింది. ఇది ఎలా వచ్చిందంటే ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ₹371.25కోట్లు డైరెక్ట్‌గా డిజైన్‌టెక్‌కు పేమెంట్ చేసింది. సీమెన్స్‌వారు ఈ అగ్రిమెంట్‌కు, ప్రాజెక్టుకు తమకు ఏ సంబంధం లేదని అంటున్నారు. డిజైన్‌టెక్ నుండి ₹58.9కోట్లకు కొన్నట్టు సీమెన్స్ కూడా సర్టిఫికేట్

ఇచ్చింది. (సభలో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో చూపిస్తూ) Project agreed amount of ₹58,98,82,163/- ఇది వాళ్ళు పేమెంట్ చేసింది. ఆ తరవాత డొల్ల కంపెనీలకు ఎలా వచ్చిందనేది నేను చెబుతాను. Securities and Exchange Board of India (SEBI) 2017లోనే ఏసీఐ ఒక డొల్ల కంపెనీ, ఈ డొల్ల కంపెనీ చేసే పని ఏమంటే రకరకాలుగా డబ్బులు దానిలోకి తెచ్చి అక్కడి నుండి క్యాష్ మార్చి ఇస్తారు. అందులో మరలా జీఎస్టీలో ఇన్‌పుట్ ట్యాక్స్ బెనిఫిట్‌ను కూడా తీసుకుంటాయని చెప్పారు. డిజైన్‌టెక్ నుండి స్కిల్లర్ కంపెనీకి ₹241కోట్లు కేటాయించారు. అక్కడి నుండి ACI ₹58crores, Cadence ₹12crores, Polaris ₹2.2crores, Knowledge Podium ₹45crores, ETA Greens Shell ₹14.12crores, Patrick Info Services ₹3.13crores, IT Smith ₹3.13crores, Bharatiya Global ₹3.13crores, Foreign Companies ₹3.22crores, Inweb ₹1.56crores, Other Companies ₹95.51 crores కేటాయించారు. ఇవన్నీ షెల్ కంపెనీలు. వీటి గురించి కూడా నేను చెబుతాను. ఉదాహరణకు Allied Computers International (Asia) Limited కు మనవాళ్ళు వెరిఫికేషన్ చేశారు. (పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌ను సభలో చూపిస్తూ) AP State Skill Development Corporationకు ₹371కోట్లు, డిజైన్‌టెక్ నుండి డైరెక్ట్‌గా పివిఎస్‌పి షెల్, actualగా సీమెన్స్‌కు వెళ్ళింది ₹51.44crores and ₹7.5crores to LMS కు కూడా SISW వాళ్ళదే ఒక భాగం, అది మొత్తం ₹58కోట్లు. అయితే సీమెన్స్ మొదట్లో ఏదైతే ఉందో అది వేరే సర్వీసెస్, దీనికి సంబంధించినది కాదు. ₹7.5కోట్లు మరియు ₹51.44కోట్లు కలిపితే ₹58కోట్లు. పీవీఎస్‌పీకి వచ్చిన నిధులను ACI ₹58crores, Cadence ₹12crores, Polaris ₹2.2crores, Knowledge Podium ₹45crores, ETA Shell ₹14.12crores, Patrick Info Services Ltd ₹3.13crores, IT Smith Solutions Private Limited ₹3.13crores, Bharatiya Global ₹3.13crores, Foreign Companies ₹3.22crores, Inweb ₹1.56crores, Other Companies ₹95.51 crores కేటాయించారు. ఇవన్నీ షెల్ కంపెనీలు. వీటి గురించి కూడా నేను చెబుతాను. ఉదాహరణకు Allied Computers International (Asia) Limited (ACI) వాళ్ళకి ₹58.2కోట్లు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అక్కడి నుండి it was found that it was diverted to various shell companies. అంటే ఏసీఐ నుండి ₹58కోట్లు బయటకు తీయడం జరిగింది. ఆ తరవాత Patrick Info Services Ltd ₹3.13crores ఏదైతే ఉందో అప్పటికప్పుడు లక్ష రూపాయల పెట్టుబడితో ప్రారంభించిన కంపెనీ. IT Smith Solutions Private Limited ₹3.13crores వాళ్ళకి కేటాయిస్తే మరుసటి రోజే డ్రా చేసేశారు. ఈవిధంగా Knowledge podium, Inweb Services, ETA Shell, Cadence వంటి డొల్ల కంపెనీలు చేసిన పనేమంటే అక్కడి నుండి డబ్బులు డ్రాచేసి ప్రక్కకు మళ్ళించడం జరిగింది. వీళ్ళు మాత్రం మేము అమాయకులం, నిమిత్తమాత్రులం అని చెబుతున్నారు. ఆ తరవాత విచారణలో భాగంగా ఒక పాత కథ బయటపడింది. యోగేష్‌గుప్తా అనే వ్యక్తి డొల్ల కంపెనీలలో ఒక భాగస్తుడిగా బయటపడ్డాడు. ఈ యోగేష్‌గుప్తా ఎవరంటే గత సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇన్‌కమ్ ట్యాక్స్ స్కామ్, వివిధ కాంట్రాక్టు కంపెనీల గురించి చెప్పినవాళ్ళల్లో ఒక నిందితుడు. అది బయటకు వచ్చిన తరవాత ఇన్‌కమ్‌ట్యాక్స్ స్కాం ఏవిధంగా ఉందో ఇది కూడా అదే విధంగా ఉందని ఇన్వెస్టిగేషన్ చేయడం జరిగింది. ఆ యోగేష్‌గుప్తా పాత ఇన్‌కమ్ ట్యాక్స్ స్కాంలో ఉన్నారు.

మ.01:30

అధ్యక్షా, తేది.11.08.2023న గౌరవ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ నోటీస్ జారీ చేసింది. ఆ నోటీస్‌లో ఆదాయంలో గందరగోళాలు ఉన్నాయి వాటికి సమాధానం చెప్పాలని రాశారు. చంద్రబాబు నాయుడుగారు నోటీస్ ఇవ్వడం తప్పని అనరు. నాకు నోటీస్ ఇవ్వడానికి మీకు జురిస్‌డిక్షన్ లేదు, ఇంకొకరివ్వాలని అంటారు. దానికి ఇన్‌కంట్యాక్సు డిపార్ట్‌మెంటు వాళ్లకు కోపం వచ్చి చంద్రబాబునాయుడు గారికి పెద్ద నోటీసుల కట్ట ఇచ్చారు. ఆ కట్టలో ఏమని ఇచ్చారంటే As per the scrutiny guidelines notice, under section 143(2) and under section 142(1) should be issued by the Jurisdictional Assessing Officers whereas it was issued by this office which is not correct in your opinion.

మీ ఉద్దేశంలో ఈ జురిస్‌డిక్షన్ కరెక్ట్ కాదని అంటున్నావు కదా జురిస్‌డిక్షన్ మాకు ఉందని చెబుతూ మొత్తం చరిత్ర అంతా బయటపెట్టారు. అందులో రెండవ పాయింట్‌లో మేము మనోజ్ వాసుదేవ్ పార్దసానిని విచారించాము. మనోజ్ వాసుదేవ్ పార్దసాని, ఆ తరవాత మంగేష్‌రాణి Accountant of MVP Consultancy, అతుల్ సోని, వినయ్ నంగాలియా కలిసి డబ్బులు తీసుకుని షాపూర్‌జీ పల్లోంజీ కంపెనీ నుంచి మీ తరపున డబ్బులు తీసుకొని, ఆ డబ్బులను వాళ్లందరు కలిసి డొల్ల కంపెనీలను స్థాపించి వాటి నుంచి వాపసు తీసుకొని మొత్తం డబ్బులను చంద్రబాబుకి ముట్టజెప్పడం జరిగిందని చాలా స్పష్టంగా వివరాలు కూడా ఇచ్చారు.

Point No.7 : Delivery of Cash to Sri Nara Chandrababu Naidu, wherein it is stated that in and around 2016 Manoj Vasudev Pardasany got in touch with Mr.P.Srinivas, P.S. to Sri Nara Chandrababu Naidu.

అందులో ఏముందంటే అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారికి పెండ్యాల శ్రీనివాస్ ప్రైవేట్ సెక్రటరీగా ఉన్నారు. వీళ్లిద్దరి మధ్య జరిగిన Question and Answers కూడా ఉన్నాయి. ప్రశ్న ఏమిటంటే please state, where and how frequently did you meet with Sri Chandrababu Naidu, the then Chief Minister of Andhra Pradesh, అని పార్దసానిని అడుగుతున్నారు. అలాగే Please state the instructions given by Mr.Srinivas on behalf of Sri Chandrababu Naidu.

ఆయన ఏమన్నారంటే Srinivas had asked me for the party funds as the elections were approaching. He stated that he will send me the names of companies through one Vicky Jain.... చంద్రబాబుగారి ప్రైవేట్ సెక్రటరీ పెండ్యాల శ్రీనివాస్ ఏమని చెప్పారంటే మనోజ్ వాసుదేవ్ పార్దసానికి, విక్కీజైన్ అనే వ్యక్తిని అటాచ్ చేస్తారు. ఆ విక్కీజైన్ Naolen and Everett అనే రెండు కంపెనీలు ఇచ్చారు. అందులో వినయ్ నంగాలియా అనే వ్యక్తి Hayagreeva, Shalaka, Annai అనే మూడు కంపెనీలకు ఇచ్చారు. ఈ కంపెనీల ద్వారా మేము డబ్బులు ఇచ్చాము. ఆ తరువాత వాళ్లు అడుగుతారు Why have you not refused the instructions given by Sri

Chandrababu Naidu and his P.S. వాళ్లు ఈ డబ్బులు ఇవ్వమని చెబితే మీరు ఎందుకు ఒప్పుకున్నారని అంటే దానికి సమాధానం పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ వాసుదేవన్ ఈవిధంగా చెప్పారు. He further warned me of dire consequences in case of non-compliance of his instructions. మీరు గనుక డబ్బులు ఇవ్వకపోతే చాలా ఇబ్బంది పడతారని బెదిరించారు. అమాయకంగా ఉదయం నుంచి సభలో ఏమీ తెలియనట్లుగా తెలుగుదేశం పార్టీ సభ్యులు చాలా అల్లరి చేశారు. ఇదంతా పూర్తిగా ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖ ఒక పుస్తకం ఇచ్చింది.

అధ్యక్షా, ఈ విషయం ఎందుకు చెప్పానంటే ఈ డొల్ల కంపెనీల మీద విచారణ జరిపితే సాధారణ ప్రజలు యోగేశ్‌గుప్తా, పార్థసాని ఉన్నారు. సామాన్య ప్రజలు కదా అని సీఐడీ వాళ్లు విచారణ జరిపితే తప్పు అంటారు. వీళ్లను ఏమి చేయాలి? వీళ్లకు సన్మానం చేయాలా, బహుమానం ఇవ్వాలా?

ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖ వికీజైన్‌ను అదుపులోకి తీసుకొని ఫోన్ డేటాను పరిశీలిస్తే స్టీల్, స్టీల్ అని రాసుకున్నారు. Advance paid by షాపూర్‌జీ పల్లోంజీ to Naolen Company ₹29కోట్లు, advance paid by షాపూర్‌జీ పల్లోంజీ to Everett ₹29కోట్లు. Cash collected by వికీజైన్ from Vinay, Hayagreeva, Shalaka, Annai ₹18కోట్ల 20లక్షలు, అంతా కలిపి ₹76కోట్ల 20 లక్షలు. ఆ తరువాత ₹9కోట్లు ఒక్కొక్క transaction ఇది నేరుగా క్యాష్ ₹24.90 కోట్లు నిరంజన్ అనే వ్యక్తి పేరు మీద ఉంది. ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖ వారు ఇన్‌స్ట్రక్షన్స్ నీట్‌గా వ్రాశారు.

Mr.Srinivas, P.S to Sri Chandrababu Naidu has given his name to deliver in payments. Mr.Vicky has made the payment of ₹24.90crores on behalf of Sri Chandrababu Naidu to Mr.Niranjan. The amount was deliverd in Hyderabad. Most of the payments were made during April and May, 2019. Mr.Srinivas has given his name to deliver in payment, Mr.Vicky has made payment of ₹3,50,00,000/- to Mr.Niranjan. The amount was delivered in Hyderabad. The name was given to me by Rajesh, P.S to Srinivas to deliver the amount ₹1,82,00,000/-. Vicky has delivered.

₹4.60లక్షలు నారాయణ్‌కి, ₹16.51లక్షలు రాజా, బెంగళూరుకి, అదే విధంగా చంద్రబాబునాయుడుగారి ప్రైవేట్ సెక్రటరీ పెండ్యాల శ్రీనివాస్, పెండ్యాల శ్రీనివాస్‌గారి ప్రైవేట్ సెక్రటరీ రాజేశ్ వికీజైన్‌కు ₹2.72లక్షలు, ₹13కోట్లు రావుకు ఈ మొత్తం కలిపితే ₹76కోట్లు. అధ్యక్షా, ఇన్‌కమ్ ట్యాక్సు నోటీసులో కన్‌క్లూజన్ ఏమంటే the total payments was made through MVP by way of siphoning of funds from infrastructure projects was summarized in line with the above discussion. ఏమని అంటే written in code language of steel in tonnes. మనం టన్నులు అని రాసుకున్నా, ఉల్లిగడ్డలు అని రాసుకున్నా అవి కోట్ల రూపాయలనే అర్థం. దీనిని అతి తెలివితో "స్టీల్" అని రాసుకున్నారు.

చివరగా 1st column లో డబ్బు ఎవరి నుంచి వచ్చిందని, amount paid out in column No.3. Total amount received by Sri N.Chandrababu Naidu అని చెప్పి column No.4 assessment year ఏ సంవత్సరానికి అని ఇచ్చారు. 2018-2019లో ₹18,93లక్షలు,

2019-2020లో ₹11,12,06,897, 2020-2021లో ₹33,76,18,207, 2020-2021లో ₹50.43లక్షలు Core trading 2021లో 9.42లక్షలు ఫీనిక్స్ ఇన్‌ఫ్రా 2019-2020లో ₹18,14,29,225 మొత్తం కలిపి ₹118,98,13,207. ఇన్‌కం ట్యాక్సు నోటీసులో ఇదంతా ఎక్కడ నుంచి వచ్చిందని అడగలేదు. ఇదంతా నీ ఆదాయం అని లెక్కేసుకోవలసిన అవసరం ఉంది కదా, దానికి సమాధానం చెప్పమని అడిగారు. ఇందులో చూస్తే చంద్రబాబునాయుడుగారి linkup అక్కడ నుంచి పెండ్యాల శ్రీనివాస్‌కి, ఆయన పి.ఏ. రాజేశ్ కిలారుకి, మనోజ్ వాసుదేవ్ పార్థసానికి అక్కడ నుంచి దుబాయ్‌కి ₹15కోట్లు పోతుంది. అతుల్ సోని బాల వెంకటేశ్ నుంచి ₹1 కోటి పోతుంది. Naolen and Everett company కి ₹62కోట్లు, Hayagreeva, Shalaka, Annai కంపెనీలకు ₹52కోట్లు పోతాయి.

The above payments were given to Narayana and Krishna on the directions of R.V.R.Raghu and Mr.Raghu was asked by Srinivas, P.S. to the then Chief Minister Sri Chandrababu Naidu. R.V.R.Raghu is one of the close persons to Chandrababu Naidu. Krishna and Narayana were the names given to me by R.V.R Raghu. R.V.R.Raghu రామోజీరావు గారి వియ్యంకుడు.

మ.01:40

అధ్యక్షా, వీళ్లందరూ అమాయకులట. ఎంత అమాయకులంటే నోట్లో వేలు పెడితే చీకుతారో లేదో అనేంత అమాయకులట. అధ్యక్షా, ఎంత అన్యాయం ఇది? వాళ్లు అమాయకులు అన్నప్పుడు అమాయకులు ఏ విధంగా ఉండాలి? పెండ్యాల శ్రీనివాస్‌కి, మనోజ్ వాసుదేవ్ పార్దసానికి సీఐడీ ఆఫీసుకు రమ్మని నోటీసులు తేది.05.09.2023న ఇస్తే అదేరోజు సాయంత్రం గం.7.10 లకు మనోజ్ వాసుదేవ్ పార్దసాని దుబాయ్‌కి వెళ్లిపోయాడు. మరుసటి రోజు తేది.06.09.2023న పెండ్యాల శ్రీనివాస్ అమెరికాకు వెళ్లిపోయాడు. వాళ్లు నిజంగా అమాయకులైతే ధైర్యంగా వచ్చి నోటీసులను ఎదుర్కొనేవారు. ఇప్పుడేమో మాకేమీ సంబంధం అంటున్నారు. పెండ్యాల శ్రీనివాస్ ప్రతిపక్ష నాయకుడికి ప్రైవేట్ సెక్రటరీ. ఈయన 1995లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన దగ్గర పని చేస్తున్న డెప్యూటీ సెక్రటరీ కింద పీ.ఏ.గా తేది.02.01.1995న చేరారు. తరువాత 2004లో నేరుగా చంద్రబాబు నాయుడు గారికి పీఏగా చేరారు. తరువాత 2009లో తిరిగి అపాయింట్ అయ్యాడు. ప్రభుత్వం మారినప్పుడల్లా 5 సంవత్సరాలు చొప్పున పనిచేశారు. All through he continued to work as P.S. to Chandrababu Naidu in the category of Section Officer. అంటే 1995 నుంచి 30 సంవత్సరాలు ప్రైవేటు సెక్రటరీగా ఉన్నాడంటే ఆయన దాదాపుగా చంద్రబాబు నాయుడు గారి ఇంట్లో మనిషిలాగే ఉన్నారు. ఇంట్లో వ్యక్తిగా 30 సంవత్సరాలుగా ఉన్న వ్యక్తికి ఇన్‌కంట్యాక్సులో గానీ, ఇంకోచోట గానీ పేరు వస్తే ఆయనకు సంబంధం ఉన్నట్లా, లేదా? అంటే 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న వ్యక్తికి ఇలాంటి పెద్దపెద్ద విషయాలు తెలియకుండా ఉంటాయా? ఎంత అన్యాయంగా చెబుతున్నారు.

అధ్యక్షా, వాళ్ల దృష్టిలో ప్రభుత్వం ఏమీ చేయకూడదు, ఎటువంటి ఇన్వెస్టిగేషన్ చేయకూడదు. ఇన్‌కమ్ ట్యాక్సు వాళ్లు దాడి చేసినా మనం వాళ్లనే అభినందించాలి. వాళ్ల కోరిక అది. ఎన్‌ఫోర్స్‌మెంటు డైరక్టరేట్ వాళ్లు అరెస్టు చేసినా అబ్బా ఎంత మంచి చేశారు అని మనం వీళ్లనే అభినందించాలి. ఇంకా వీళ్ల కోరిక ఏమిటంటే ఈ.డి. మీద మనం వెళ్లి కొట్లాడాలి. మా చంద్రబాబు నాయుడు గారిని మీరెట్లా తప్పుబడతారని కొట్లాడాలి. వాళ్లు చెప్పేది ఎంత అన్యాయమో చూడండి. అధ్యక్షా, ఇది కాక కొంతమంది బయట మీడియా ద్వారా, పబ్లిక్ ద్వారా నార్మల్‌గా frequently asked questions అంటాము. ప్రతి ఒక్కరికీ కొన్ని సందేహాలుంటాయి. ఎందుకంటే ఇంత కాంప్లికేషన్ అంశాలు ఎవరికీ అర్థం కావు. మనకే చదవాలంటే గంటలు గంటలు సమయం పడుతుంది. కానీ చంద్రబాబు నాయుడు గారికి మద్దతు ఇస్తున్న మీడియా the truth skill scam, the truth the facts అని సోషల్ మీడియా అంతా చెబుతున్నారు. ఆ ఫ్యాక్ట్స్ ఏమిటో చర్చించాలి కదా!

అధ్యక్షా, ఫ్యాక్ట్ ఏమిటంటే టెండర్ లేకుండా డబ్బులు ఎట్లా కొట్టేయాలి, దానికి ఇదంతా స్టోరీ. కానీ ఫ్యాక్ట్స్ కూడా చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఇది చాలా మంచి ప్రోగ్రామ్. బ్రహ్మాండమైన ప్రోగ్రామ్. కాబట్టి బ్రహ్మాండమైన ఈ స్కిల్ ప్రోగ్రామ్‌ని ఎందుకు అభినందించడం లేదని అడుగుతున్నారు. చదువు చెప్పడం మంచిది కాదని ఎవరూ అనడం లేదు. ఏ చదువైనా మంచిదే. కానీ మనం అడుగుతున్నది ఏమంటే ఎంత ఖర్చు పెట్టారో, ఆ ఖర్చు చేయడంలో దొంగతనం జరిగిందనేది ఒక్కటే మనం చూస్తున్నాం తప్ప మరొకటి కాదు. అయినా వాళ్లు అడుగుతున్నారు కాబట్టి దానికి కూడా సమాధానాలు చెబుతాను. కాకినాడ జేఎన్‌టీయూని ఉదాహరణగా తీసుకుంటే 2018-19 నుంచి 2022-23 వరకు చూస్తే 369 ప్రోగ్రామ్‌ల ద్వారా 7893 మందికి చదువు చెప్పారు. జేఎన్‌టీయూ అనంతపూర్‌లో 2016-17 నుంచి 2021-22 వరకు చూస్తే 16,072 మందికి చదువు చెప్పారు. అయితే ఏమి చదువు చెప్పారనే కీలకమైన విషయం ఇక్కడ ఉంది. ఉదాహరణకు ఖాదర్ హుసేన్‌కి తేది.12.03.2018 ప్రోగ్రామ్ మొదలై తేది.17.03.2018న ప్రోగ్రామ్ అయిపోతుంది. అంటే ఐదు రోజులు. సూర్య కిరణ్ అనే విద్యార్థికి తేది.13.08.2018న మొదలై తేది.18.08.2018కి అయిపోతుంది. మొత్తం వివరాలు చూస్తే కేవలం ఐదు రోజులే ట్రైనింగ్ ఇచ్చారు. కనీసం ఒక మనిషికి నైపుణ్యం నేర్పించాలంటే.... ఐదు రోజుల్లో వంట నేర్పించగలుగుతామా? ఐదు రోజులపాటు స్కిల్లింగ్ నేర్పించడం కాదు. ఇది కేవలం డెమో. అంటే ఒక స్టూడెంట్‌కి ఐదు రోజుల్లో కంప్యూటర్ అంటే ఏమిటి, రోబో అంటే ఏమిటి అని చెబుతారా? ఇంత పెద్ద స్కాం ఎవరూ చూడలేదు. వాళ్ల పుణ్యాన మన పరిశోధనలో బయటపడింది. అది వాళ్ల పుణ్యమే. Production Design and Validation Lab, (NX-CAD).... నేను ఇంతకు ముందు ఇంట్రడక్షన్‌లో చెప్పాను. క్యాడ్, క్యామ్, సీఏఈ లాగే NX-AD కూడా 180 గంటలు అంటే ఐదు వారాల ప్రోగ్రామ్. మాన్యుఫ్యాక్చరింగ్ సీఎన్‌సీ 4 వారాలు, 144 గంటలు, క్యామ్ 4 వారాలు 144 గంటలు, రోబోటిక్స్ 6 వారాలు 216 గంటలు, సీఏఈ ఐదు వారాలు 180 గంటలు, LMS మూడు వారాలు 120 గంటల ప్రోగ్రామ్.

అధ్యక్షా, ఈరోజు ఈ సభ ద్వారా రాష్ట్రమంతా తెలుసుకోవలసిన విషయం. ఇది ఇంకా పెద్ద స్కామ్. పిల్లలకు చదువు చెబుతామని చేసిన మోసం. డబ్బుల మోసం ఒకటైతే, పిల్లలకు చదువు చెబుతామని చేసిన మోసం మరొకటి. ఏ కోర్సు అయినా మూడు వారాల నుంచి ఆరు వారాల వరకు ఉంటే వాళ్లు ఐదు రోజులని చెప్పి తిరిగి ప్రతి ఒక్కరిని వాళ్లే దబాయిస్తున్నారు. రెండు లక్షల మందికి చదువు చెబితే మీకు కనబడటం లేదా అన్నారు. ఐదు రోజుల్లో ఏమి కనబడుతుంది? వాళ్లు మాట్లాడేది ఎంత అన్యాయం? వాస్తవానికి కనీసం మూడు నెలలు ఉండాల్సిన కోర్సులైతే ఐదు రోజులు డెమాన్‌స్ట్రేషన్ ఇచ్చారు. ఇది స్కిల్లింగ్ కాదు.

అధ్యక్షా, ప్రతి ఒక్కరూ అడిగేది అసలు ఖర్చెంత అయింది అని. ఈ ఐదు రోజులకి వాస్తవ ఖర్చు ఎంతైందో చూస్తే మనకు కనబడుతున్నది కేవలం ₹58 కోట్లు మాత్రమే. అధ్యక్షా, డిజైన్‌టెక్ వాళ్లు మేము ₹371.28 కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. ఏవిధంగా అంటున్నారంటే ఏయే కాలేజీకి ఎంతెంత ఖర్చు పెట్టామని చెప్పారంటే ఎక్కడా ఐటమ్‌వైజ్ లేదు. ఎక్కడా ఏ ఐటమ్‌కి ఎంత ఖర్చు పెట్టారో ఇన్వాయిస్‌లు లేవు, ఏమీ లేవు. 2018లో ఒకటికి పదిసార్లు అడగ్గా మార్చిలో వివరాలు ఇచ్చారు. సీమెన్స్ వాళ్లు ఏమంటున్నారంటే మాకసలు మూడు వేల రూపాయల స్కీము, గ్రాంట్-ఇన్-ఎయిడ్ స్కీము, 90 శాతం స్కీము అసలు మాకు లేవు. ఈ అగ్రిమెంటు మాకు సంబంధం లేదు. అసలు ఈ సుమన్‌బోస్ మా దగ్గర పని చేయడం లేదు. ఈయన దిగిపోయాడని వాళ్లు చెబుతున్నారు. అయితే వాళ్ల నుంచి డిజైన్‌టెక్ వాళ్లు ₹59 కోట్లతో మా దగ్గర కొన్నారని చెబుతున్నారు. అంటే ఇంతవరకు నికరంగా వాస్తవంగా ట్రాన్సాక్షన్ జరిగింది కేవలం ₹59 కోట్లు మాత్రమే.

మ.01:50

ఆ తరవాత క్లియర్‌గా చూస్తే సుమన్‌బోస్ ఎక్కడున్నారో మాకు తెలియదు. 90 శాతం స్కీమ్ మా దగ్గర లేదని వాళ్లు చెబుతున్నారు. ఎందుకైనా మంచిదని మేము ఒక అసెస్‌మెంట్ చేయించాము.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఒక ముఖ్యమైన సమాచారం. చంద్రబాబునాయుడు గారి స్క్వాష్ పిటిషన్ హైకోర్టు కొట్టివేసింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, కార్నర్ కన్సల్టెంట్ వారు హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఎక్విప్‌మెంట్ వాల్యూ అసెస్‌మెంట్ చేయడంలో నిపుణులు. వారు చెప్పేదేమంటే, సీమెన్స్ వారి నుండి అకడమిక్ సాఫ్ట్‌వేర్ ₹35.74కోట్లు విలువుంటుంది. వారు split-up కూడా ఇచ్చారు. వస్తువులు సాఫ్ట్‌వేర్ లేదా హార్డ్‌వేర్ రూపంలో ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్టణం కొరకు ₹2.88కోట్లు ఖర్చు పెట్టారు. దానికి యాన్యువల్ మెయింటెనెన్స్(ఏఎంసి) ₹51.3లక్షలు, కాకినాడ జేఎన్‌టీయూకి ₹3.7కోట్లు ఖర్చుపెట్టగా, ఏఎంసీ ₹54.78లక్షలు, అనంతపూర్

జేఎన్‌టీయూకి ₹2.95కోట్లు ఖర్చుచేయగా, ఏఎంసీ ₹52.59లక్షలు ఖర్చు అయినది. తిరుపతి, శ్రీ వేంకటేశ్వర కాలేజీకి ₹3.61కోట్లు ఖర్చు చేయగా, అందుకు ఏఎంసీ ₹64.36లక్షలు, విజయవాడ సిద్ధార్థ కాలేజీకి ₹3.6కోట్లు ఖర్చుచేయగా ఏఎంసీ 54.53లక్షలు ఖర్చుచేశారు. గుంటూరు వీవీఐటీ కొరకు ₹3.6కోట్లు ఖర్చుచేయగా, ఏఎంసీ ₹54.5లక్షలు లెక్క తేలింది. ఎవరు లెక్కవేసినా అది ఎక్కడైనా 40, 50 లక్షలు దాటదు. ఎందుకైనా మంచిదని జేఎన్‌టీయూ ద్వారా మన ప్రభుత్వం కూడా అసెస్‌మెంట్ చేయింది. అనంతపురం జేఎన్‌టీయూకి సంబంధించి ఐటెంవైజ్ అసెస్‌మెంట్ చేయించాము. Production Design and Validation Lab, NX Academic Perpetual Licence (Core + CAD) - 60 units, దాని వాల్యూ ₹10,000 వేసుకున్నా ₹6లక్షలు (60 x 10) అవుతోంది. మొత్తం ₹7.86కోట్లు వస్తున్నది. అంటే అనంతపురం జేఎన్‌టీయూకి ₹7.86లక్షలు పోనీ సుమారుగా ₹8కోట్లు వేసుకున్నా ఆరు కాలేజీలకు కలిపి ₹48కోట్లు అవుతున్నది. ఇవి సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్. మరొకటి టెక్నికల్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ కింద ఐదు ఉన్నాయి. అవి కోటి రూపాయలు లెక్కవేసుకున్నా ₹30కోట్లు. అంతా కలిపి ₹70 నుండి ₹80కోట్లు.

అధ్యక్షా, వాస్తవానికి ఇక్కడ రెండు రకాలుంటాయి. ఒకటి అకడమిక్, రెండు కమర్షియల్. చాలాచోట్ల ఈ కంపెనీలకు సాఫ్ట్‌వేర్‌ని ఫ్రీగా ఇచ్చేస్తారు. ఎందుకంటే, ఎవరైతే ఈ కోర్సు నేర్చుకుంటారో వారే ఉద్యోగానికి వస్తారు. ఒక స్కెచ్‌పెన్ ఉంటే కమర్షియల్ సేల్ అనుకుని ₹25లకు అమ్మితే అదే కంపెనీ అకడమిక్‌లో ఫ్రీగా ఇస్తుంది. ఆ విధంగా ఐటీలో సాఫ్ట్‌వేర్‌ని ఫ్రీగా అందిస్తారు. సీమెన్స్ వారు గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇచ్చారు. జార్జ్ వాషింగ్‌టన్ యూనివర్సిటీ ₹30మిలియన్ డాలర్స్ ఫ్రీ గా ఇచ్చారు. అంటే ₹2.40కోట్లు. యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా ₹450మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్స్ ఫ్రీ. కనెక్టికట్ స్టేట్ కాలేజ్ ఆఫ్ యూనివర్సిటీ ₹315 మిలియన్ డాలర్స్ ఫ్రీ. అబుదాబీలోని జావెద్ యూనివర్సిటీ ₹100మిలియన్ డాలర్స్ ఫ్రీ. వర్జీనియా స్కూల్స్ 1బిలియన్ డాలర్స్ ఫ్రీ. దాదాపు ₹8,000కోట్లు. హ్యూస్టన్ యూనివర్సిటీ ఇలా చెప్పుకుంటూ వెళితే చాలా ఉన్నాయి. భారతదేశంలో కూడా ఉన్నాయి. చెన్నై అన్నా యూనివర్సిటీ ₹23మిలియన్ డాలర్స్ ఫ్రీ. మంగళూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ₹79మిలియన్ డాలర్స్ ఫ్రీ. దీనివల్ల మనకు ఏం అర్థమవుతోంది? చాలావరకు ఇక్కడ తప్ప ఎక్కడా దొరకదు అనేదంతా ఫ్రీగానే వచ్చింది. లేదా గ్రాంట్ రూపంలో లేదా, హైలీ సబ్సిడైజ్డ్ రూపంలో వస్తుంది. మాన్యుఫాక్చరింగ్ వెల్డింగ్ కోర్సుకు సంబంధించి బయట కూడా కనుక్కుంటే ₹450లు. సి అండ్ సి ₹21,000, ఆటోమోటివ్ ₹999లు, ఏవి చూసినా మనకు ₹500, 5,000, 10,000 లేదా ఫ్రీగా వస్తున్నది. ఎన్.ఎక్స్. అకాడమీ బండిల్ లేటెస్ట్ ప్రైస్ ₹10,000, Siemens NX Student Edition - free, Academic Programme, Solid Edge CAM Pro-free student version. Likewise, it is mentioned that, "Siemens Engineering Student Software - we provide a robust selection of software for students, completely free. Individual learners are not qualified for a Siemens software grant. If you are a student looking for personal access to Siemens Software, please see our free offerings. Academic partner grant - Join our academic partner programme to gain access to free industry-

grade software to support classroom instructions". ఇవన్నీ సీమెన్స్. ఇది చాలక ఇంకా కక్కుర్తి ఏమిటంటే, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నుండి మళ్లీ కన్జూమబుల్స్ పేరుతో అంటే కొన్ని సామాన్లు అరిగిపోయాయి, కరిగిపోయాయని ₹5.10కోట్లు బిల్లు పెట్టి తీసుకున్నారు. ₹250కోట్లు తీసుకున్నాక భోజనం తరవాత కిళ్లీ వేసుకున్నట్లు కక్కుర్తిగా మరో ₹5కోట్లు తీసుకున్నారు. ఇదిగాక విద్యార్థులకు అతి తక్కువకే చెబుతున్నట్లు ప్రచారం. (ఈ-టీవీ క్లిప్పింగ్ చూపిస్తూ) "వివిధ కోర్సులకు నామమాత్రం రుసుముకే యువతకు శిక్షణ." అసలు ఫీజే వసూలు చేయకూడదు కదా! మరి నామమాత్ర రుసుము ఏమిటో తెలియదు.

అధ్యక్షా, ఇంతవరకూ నేను ప్రోగ్రామ్ క్వాలిటీ, ధర చెప్పాను. ఇక ప్రొసీజర్ సంగతి చూస్తే గత ప్రభుత్వంలో అసలు ప్రొసీజర్ ఫాలో అవలేదు. జీవో వేరే ఉంది, ఎంఓయూ వేరే ఉంది. ఫండమెంటల్‌గా అది పెద్ద తప్పు. పోనీ, ఏవిధంగా చేశారో చూస్తే అవి కూడా ఫిజికల్ ఫైల్స్. చంద్రబాబునాయుడు గారు హైదరాబాదును నేనే కట్టాను, కంప్యూటర్, సెల్‌ఫోన్లను నేనే కనిపెట్టాను, ఈ-గవర్నెన్స్ నేనే తెచ్చానని చెప్పుకుంటారు కదా, ఇక్కడ మాత్రం ఫిజికల్ ఫైల్స్ ఎందుకు?

(సభలో వీడియో క్లిప్పింగ్స్ చూపించసాగారు)

అప్పటి సెక్రటరీ శ్రీమతి సునీత, ఐ.ఎ.ఎస్. గారు 2015 జులై 29న "The file had not been routed through Finance Department before approval of ₹370 crores was taken, put up specific requirement why additional amount is required. Send to Planning Department for remarks." అంటే ఫైనాన్స్ అప్రూవల్ లేకుండా ₹370 కోట్లు రిలీజ్ చేయమంటున్నారు కదా, అసలు డబ్బులు ఎందుకు అవసరమో సర్క్యులేట్ చేయండి అని అడిగారు. ఆ తరవాత రెండవది డిజైన్‌టెక్‌కు ₹55కోట్లు రిలీజ్ చేయమన్నప్పుడు "It may be referred to Planning Department whether an amount of ₹55crore be given as in the first instance for one unit as pilot project or against specific milestones". ఇది కొత్త ప్రాజెక్టు కాబట్టి, అంతా ఒకటేసారి ఎందుకు, ఒక పైలట్ ప్రాజెక్టు తీసుకోండి, మొదటగా ఒక యూనిట్ తీసుకుని క్లస్టర్ చేయవలసింది కరెక్ట్ కదా, ఆ తరవాత మైల్‌స్టోన్స్, ఏ సమయానికి ఏది రిలీజ్ చెయ్యాలో ఉండాలి కదా అని అన్నారు. ఈ ప్రశ్నల తరవాత చీఫ్ సెక్రటరీ ఐ.వై.ఆర్. కృష్ణారావు గారు ఏమన్నారంటే "Issue is discussed in the meeting with the Chief Minister, Budget Release Order (B.R.O.) for an amount of ₹25crore may be released and put up the file". 'After Issue Ratification' అనే ఒక సిస్టమ్‌ని ఫాలో అయ్యారు.

మ.02:00

అంటే ఫైనాన్స్ అప్రూవల్ లేకుండా ₹370కోట్లు రిలీజ్ చేయమని అంటున్నారు కదా, అసలు డబ్బు అవసరం ఎందుకు వచ్చిందో ఫైల్ సర్క్యులేట్ చేయమనే విధంగా మొదటి అంశం స్పష్టంగా కనబడుతోంది. ఆ తరవాత రెండవ అంశం క్రింద డిజైన్‌టెక్ కంపెనీకి ఎప్పుడైతే ₹55కోట్లు రిలీజ్

చేయాలనప్పుడు, It may be referred to Planning Department whether an amount of ₹55 crore be given as in the first instance for one unit as pilot against specific milestones''. అంటే కొత్త ప్రాజెక్టు కాబట్టి ఒకేసారి అంత మొత్తం రిలీజ్ చేయడం కంటే పైలట్ ప్రాజెక్టు క్రింద ఒక క్లస్టర్, యూనిట్‌ను ప్రామాణికంగా తీసుకుని ముందుకు వెళ్లాలనేదే ఉద్దేశం. అ తరవాత మైల్‌స్టోన్స్ ప్రకారం ఏ సమయానికి ఏమేరకు డబ్బు రిలీజ్ చేయాలనే విధంగా నిర్దేశం ఉండాలనేదే ప్రధాన ఉద్దేశం.

అధ్యక్షా, ఆ విధంగా క్వశ్చన్స్ రైయిజ్ కాగా అప్పటి చీఫ్ సెక్రటరీ ఐవైఆర్ కృష్ణారావు గారు ఒకటే చెప్పారు. ''Issue is discussed in the meeting with Chief Minister, for an amount of ₹25Crores BRO may be released and file put up''. అప్పుడు ఒక సిస్టమ్ ఫాలో అయినారు. ''After issue ratification'' అనే రూల్ ఫాలో అయినారు. అంటే మొదట బడ్జెట్ రిలీజ్ చేయండి, తరవాత ratification చేయండని మాత్రం చెబుతారు కానీ చేసేది మాత్రం ఉండదు. చాలా అంశాల్లో ratification జరగలేదు. ఆనాటి చీఫ్ సెక్రటరీ ఐవైఆర్‌కృష్ణారావు గారు ఒకటే అంటున్నారు. సదరు ఇష్యూ సీఎమ్ గారితో డిస్కస్ చేయడం జరిగింది కాబట్టి బడ్జెట్ రిలీజ్ చేయండి, ratification మరల తీసుకోండని చెప్పారు. కానీ ratification మాత్రం తీసుకోలేదు. ఆనాడు సంతకం చేయమని గట్టిగా ప్రశ్నించేవాళ్లెవరు?

ఆ తరవాత మళ్లీ ₹270కోట్లు రిలీజ్ చేశారు. ఐవైఆర్ కృష్ణారావు గారు మళ్లీ “at Para No. 27 was requested to release. However, ratification is not taken. During the release of APSSDC funds to DesignTech”. IYR Krishna Rao said that “Para 27 is agreed in meeting conducted by CM. Finance Department may be released''. అంటే ₹270కోట్లు రిలీజ్ చేయమని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌ను ఆదేశిస్తూ, మళ్లీ after issue ratification తీసుకోలేదు. ఆ తరవాత మళ్లీ పేరా 27 క్రింద ₹25కోట్లు, ఆ తదుపరి అప్పటి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ ఒక విషయాన్ని చెప్పారు. ₹55కోట్లకు పైలట్ ప్రాజెక్ట్ చేయమని చెప్పారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ పీవీ రమేశ్ గారు ఒక మాట చెప్పారు. ''The Chief Secretary spoken to me today requesting for immediate clearance of the file, Mr. G. Subba Rao met me and handed over the minutes of the meeting by CM, dated 11th September, 2015, Letter of Siemens, Dated...'' అంటే అక్కడ చెబుతున్నది ఒకటే. తక్షణమే క్లియర్ చేయమని సుబ్బారావు గారు అడిగినారు, చీఫ్ సెక్రటరీ గారు నాకు చెప్పారని చెబుతున్నారు. చీఫ్ మినిస్టర్ గారు నాకు చెప్పారు, వెంటనే బడ్జెట్ రిలీజ్ చేయమన్నారని చీఫ్ సెక్రటరీ గారు చెబుతున్నారు. నేను ప్రస్తావించిన దాంట్లో ఏ ఒక్కచోటైనా ప్రొసీజర్ ఉందా?

అధ్యక్షా, మళ్లీ పీవీ రమేశ్ గారు ఫైల్లో ఒక మాట చెప్పారు. ''matter was discussed with Secretary, Skill Development and considering the observations.... etc. Design Tech provide documentary''. బడ్జెట్ రిలీజ్ చేయమని మరొకసారి చెప్పారు. ఆ తరవాత పీవీ రమేశ్

గారిదే మరొకసారి నోటింగ్స్ ఉన్నాయి, సునీత గారి నోటింగ్స్ కూడా ఉన్నాయి. ''Please see PFS orders in Para 189, conditions raised at Para 1 to 6 have not been touched. Department may be asked to comply with orders and then request''. దాని అర్థం ఒక్కటే. ఏవైతే కండిషన్స్ ఉన్నాయో, ఆ కండిషన్స్ ఫాలో కాలేదు కాబట్టి కండిషన్స్ ఫాలో అయ్యాక బడ్జెట్ అడగండని చెప్పారు. ఆ తరవాత మళ్లీ, ''since the venues have not been finalized''. స్కిల్ డెవలప్‌మెంట్ శాఖకు అనుబంధంగా ఎక్కడ యువతకు శిక్షణనిచ్చే కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నారో కూడా తెలియదు, యువతకు ఏవిధంగా నైపుణ్యాన్ని ఇవ్వాలనుకుంటున్నారో తెలియదు, ధర తెలియదు, శిక్షణ కేంద్రాల ఏర్పాటు కాన్సెప్ట్ ఏమిటో కూడా తెలియదు కానీ ₹270కోట్లు సంతకం పెట్టకుండా ఫోర్స్‌చేసి రిలీజ్ చేయండని చెప్పిన విషయం మనకు స్పష్టంగా నోటింగ్స్‌లో కనబడుతోంది.

అధ్యక్షా, డా.పీవీ రమేశ్, శ్రీమతి కె.సునీతతో పాటు సీమెన్స్ కంపెనీ ప్రస్తుత ఎండీ కూడా కోర్టులో సీఆర్‌పీసీ 164 క్రింద వాంగ్మూలం ఇచ్చారు. ముగ్గురూ కలిసి, ''We stand by the file noting'' అని కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ప్రతిపక్ష సభ్యులు మాత్రం వాటిని ఒప్పుకోకపోగా, మేమంతా అమాయకులం, అనవసరంగా తప్పుడు కేసులు పెట్టారని మాట్లాడుతున్నారు. ఇంతకు ముందు చూపిన వీడియో జూలై 22, 2017నాటిది. ఘనంగా, బ్రహ్మాండంగా, తక్కువ ధరకు యువతకు శిక్షణనిచ్చామని చెబుతున్నారు. అసలు ఫ్రీగా యువతకు శిక్షణ ఇవ్వాల్సిందిపోయి, తక్కువ ధరకు శిక్షణనిచ్చినట్టుగా చెప్పారు.

Budget utilization విషయంలో Skill Development Corporationకు ఒకే ఆలోచన బలంగా ఉండేది. ప్రజాధనాన్ని ఎట్లా కొట్టేయాలనేదే ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని పనిచేశారు. 2014-15లో ₹3.44కోట్లు. కొత్త రాష్ట్రం, కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి ఆ మొత్తం రిలీజ్ చేయడంలో అర్థం ఉంది. 2015-16లో ₹399కోట్లు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఒకే సంవత్సరంలో ఖర్చు చేశారు. అదే స్పీడ్ తరవాత సంవత్సరం కనిపించాలి కదా! కానీ ₹110కోట్లు, ₹93కోట్లు, ₹150కోట్లు ఖర్చు చేశారు. అన్నిచోట్ల అవకతవకలకు పాల్పడ్డారు. అన్నీ కూడా ఫిజికల్ ఫైల్స్‌లోని అంశాలే. గ్రాంట్-ఇన్-ఎయిడ్ అని చెప్పారు. గ్రాంట్-ఇన్-ఎయిడ్ అంటే మనం డైరెక్ట్‌గా ఏదైనా ఇవ్వడం అని అర్థం. గ్రాంట్-ఇన్-కైండ్ అంటే డిస్కౌంట్. నేను ఇంతకు ముందు చెప్పినట్టుగానే, నాకు ఒక రోజుకు కోటి రూపాయల కన్సల్టింగ్ ఫీజు, మీరంటే నాకు చాలా అభిమానం కాబట్టి 99శాతం డిస్కౌంట్ ఇస్తాను, కేవలం లక్ష రూపాయలకే ఈరోజు పనిచేస్తానని చెప్పడం ఆ కోవకు వస్తుంది. కానీ, అది సరైన పద్ధతి కాదు.

ఆనాడు వారు చేసిన స్కీమ్ గురించి చెప్పుకుంటే, ఉదాహరణకు షాపుకు పోతే సబ్బు ఫ్రీగా ఇస్తా, సబ్బు ఉంచే ప్లాస్టిక్ బాక్స్ మాత్రం కొనుక్కోమని చెప్పేట్టుగా ఆనాటి స్కీమ్ ఉంది. సబ్బు మాత్రం ఫ్రీగా ఇస్తారు, సబ్బు ఉంచే ప్లాస్టిక్ బాక్స్ మాత్రం సబ్బు ధర కంటే నాలుగింతలు ఎక్కువగా వసూలు చేయడం. అది వాళ్లు అమలుచేసిన స్కీమ్. అంతకు తప్ప నాకైతే వ్యత్యాసం ఏమీ కనబడలేదు. స్కీమ్

పరిధిలో జరిగిన ప్రోగ్రెస్ చూసినా ఏమీ ఉపయోగం లేదు. 2015-16లో డబ్బు డ్రా చేస్తే 2018కి completion of the project ఉంది. ఇప్పుడు మనం వాళ్లను అడుగుతున్నది ఒక్కటే. ఇవన్నీ కూడా చాలా గందరగోళంగా ఉన్నాయి. ముఖ్యమంత్రిగారికి తెలియకుండా, ముఖ్యమంత్రిగారి పాత్ర లేకుండా జరిగేందుకు అవకాశం ఉందా అని ప్రతిపక్ష నాయకులను ప్రశ్నిస్తున్నాం. అంటే కేబినెట్ అప్రూవల్ లేకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకావడం, సెక్రటరీ నియామకం జరగడం, డబ్బులు రిలీజ్ చేయించడం, సంబంధంలేని కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడంవంటి అన్ని రకాల పనులు ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి పాత్ర లేకుండా ముందుకు వెళ్లేందుకు అసలు అవకాశం ఉందా? సామాన్య మానవుడు ఒకసారి ఆలోచన చేసుకుంటే ఒకటే తెలుస్తుంది. Other than Chief Minister ఎవరైనా చేసే పనులేనా అనేది తెలుస్తుంది. అసలు జీవో నం.4తో నోటింగ్స్‌కు సిగ్నేచర్స్ ట్యాలీ కావు. ప్రతి చోట అవకతవకలకు పాల్పడ్డారు.

CITD (Central Institute of Tool Design) కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ. Engineering, Technical Institutionsకు సంబంధించి విద్యార్థులకు చదువుతో పాటు శిక్షణ ఇవ్వడమే ఆ సంస్థ ముఖ్యోద్దేశం. అందులో MSME Tool Room అనే ఒక విభాగం ఉంటుంది. ప్రతిపక్ష నాయకులు ఒక మాట చెబుతున్నారు. MSME Tool Room విభాగం రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ నిర్వహణ బాగుందని ఒక సర్టిఫికేట్ ఇచ్చారు, కానీ ఎందుకు తప్పుపడుతున్నారని మాట్లాడుతున్నారు. 22 మార్చి, 2016న MSME Tool Room విభాగం సర్టిఫికేట్ ఇచ్చారు. కానీ, 2018లో ఏర్పాటుచేశారు. సర్టిఫికేట్ ఏమని ఇచ్చారో కూడా వాళ్లే చెబుతున్నారు. MSME Tool Room విభాగానికి సంబంధించిన Chief Executive Officer Shujayat Khan కూడా కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆరోజున ఆ సంస్థకు హెడ్‌గా ఉన్న సుజాయత్ ఖాన్ గారే చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ శాఖకు సంబంధించిన వాళ్లు ఇచ్చిన డీటైల్స్ ఆధారంగా చెప్పాను తప్ప మరొకటి కాదని చెప్పారు. అంటే వాస్తవంగా ఫీల్డ్‌కు పోయి పరిశీలించలేదనే విషయం తేటతెల్లమవుతుంది. 2017-18లో సంస్థను ఏర్పాటుచేస్తే, 2016 మార్చిలోనే సర్టిఫికేట్ వచ్చింది. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అనే పాయింట్ క్రింద పేరా 11.0లో చెప్పబడింది. వాళ్లు వేసుకున్న లెక్కల ప్రకారం 37వేల మంది విద్యార్థులు, ఒక్కో విద్యార్థి చదివితే, చదివిన విద్యార్థికి ఫీజు క్రింద మొత్తం ఇస్తే, ఆ ఫీజును లెక్కేసి చెప్పారు. ఫీల్డ్‌కు వెళ్లి పరిశీలించలేదని వాళ్లే చెబుతున్నారు. ఫీల్డ్‌కు వెళ్లే అవకాశమే లేదు. క్షేత్ర స్థాయిలో యూనిట్స్‌ను ఏర్పాటుచేయకపోవడమే ప్రధాన కారణంగా మనం చెప్పుకోవాలి. Valuation Report ప్రకారం వాళ్లు చెబుతున్నది మరొక విధంగా ఉంది. ఒకవేళ ఫలానా సంఖ్యలో విద్యార్థులు చదివితే, చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి ఫీజు క్రింద ఫలానా మొత్తం ఇస్తే, ఫలానా మొత్తంలో ఫీజు వసూలుచేస్తే, విద్యార్థులు చేసే కోర్సులకు అనుగుణంగా మొత్తాన్ని రిలీజ్ చేసినారు తప్ప ఫీల్డ్‌లో సామాను, సరకు, మరొకటి ఏదీ లేదు కాబట్టి ఇచ్చిన రిపోర్ట్ ఏ మాత్రం సమంజసంగా లేదు, వ్యత్యాసం ఉంది, ఏ మాత్రం ట్యాలీ కావడం లేదనేది మాత్రం వాస్తవం.

మ.02:10

This is only valuation. ఒకవేళ ఇంతమంది విద్యార్థులకు ఈ కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తే, ఆ కోర్సుల విలువ ఇంత అవుతుందని జరగని పనికి ఒక అంచనా మాదిరిగా కేవలం theoretical valuation లేదా itinerary తప్ప జరిగిన దాని గురించి కాదు.

అధ్యక్షా, గుజరాత్ మోడల్‌తో దీనిని పోల్చుకుని చెబుతున్నారు. ఒక పర్టిక్యులర్ విషయానికి మీరు శిక్షణ ఇవ్వండి, దానికి గాను మేము గ్రాంటు ఇస్తామని గుజరాత్‌లో ఉంది. గుజరాత్ మోడల్‌లో ₹17కోట్లు గ్రాంటుగా ఇచ్చారు. మిగిలిన మొత్తం వారి Corporate Social Responsibility నుంచి సీమెన్స్, డిజైన్‌టెక్ సంస్థలు పెట్టాయి తప్ప గుజరాత్‌లో 90:10 స్కీము మాదిరిగా చేయలేదు. వారు గుజరాత్ మోడల్ అని చెబుతున్న విషయం కూడా పూర్తిగా తప్పు.

అధ్యక్షా, గతంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో పనిచేసిన శ్రీ అర్జా శ్రీకాంత్ to whomsoever it may concern వీళ్లు చాలా మంచివారు లేదా ఉదాహరణకు ఈయన వయస్సు సుమారు 60 సంవత్సరాలు అనుకుంటాను, to the best of my knowledge అని ఒక సర్టిఫికెట్ ఇస్తే, దానిని పట్టుకుని సర్టిఫికెట్ ఉందని చెబుతారు. ఏది దొరికితే దానిని పట్టుకుని వారు పబ్లిక్‌ను మిస్‌లీడ్ చేయడం తప్ప నాకైతే వేరేగా అనిపించడం లేదు.

అధ్యక్షా, ప్రభుత్వ సొమ్మంటే ప్రజల సొమ్ము. ప్రజల సొమ్మును వేగంగా కొట్టేసే స్కీముగా దీనిని చెప్పవచ్చు. ఈవిధంగా వేగంగా చేసినపుడే తేదీ, సమయం, స్థలం లేకుండా ఇటువంటి పొరపాట్లు కూడా జరుగుతాయి. ఆ ప్రాజెక్టు రిపోర్టు కూడా false report. ఫండమెంటల్‌గా ₹3,281కోట్లు కూడా తప్పు. దానికోసం ఒక జీవో. ఆ జీవో కోసం ఒక ఎంఓయూ, టెండర్లు avoid చేయడం కోసం పెట్టిన స్కీము ఇది. మొత్తం ₹371కోట్లలో లిబరల్‌గా లెక్కించినా ₹250కోట్లు సునాయాసంగా వారు కాజేశారు. వాస్తవానికి ₹250కోట్ల కంటే ఎక్కువ కూడా ఉంటుంది. ఇది ఒక తప్పు. దీని కంటే పెద్ద తప్పు నిరుద్యోగ యువతకు మూడు, నాలుగు నెలలు ఇవ్వవలసిన శిక్షణ కేవలం ఐదు రోజులు డెమో మాత్రమే ఇచ్చి మోసం చేశారు. 2014 తర్వాత నైపుణ్యాలు-నైపుణ్యాభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రాముఖ్యత వచ్చింది. మనకు ఉన్న 25-50 సంవత్సరాల మధ్య ఉన్న జనాభా మరో 20 సంవత్సరాల తర్వాత ఉండదు. వీరంతా పెద్దవారు అయిపోయి పుట్టేవారు తగ్గుతారు. పనిచేయగలిగే వయస్సు గల వ్యక్తులున్న సంఖ్య ఎక్కువగా ఉన్న దేశాల్లో మన భారతదేశం ఒకటి. బ్రహ్మాండమైన అవకాశమున్న ఆ ఐదు సంవత్సరాలు మనం కోల్పోయాము. గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యవేక్షణలో స్కిల్లింగ్ అనేది ఎంత అందంగా మనం టేకప్ చేస్తున్నామో రాబోయే ఐదు సంవత్సరాల్లో మనకు తెలుస్తుంది. 180 సంస్థలకు ఒక ఎంఓయూ ఒక కంపెనీతో చేసి, ఆ కంపెనీ Corporate Social Responsibility క్రింద మన వారితో అనుసంధానమై instruments ఇవ్వడమే కాకుండా, ఫ్యాకల్టీలో

కూడా వారి మనుషులను నియమించే చాలా బ్రహ్మాండమైన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అతి త్వరలోనే ఆ కార్యక్రమానికి ప్రారంభోత్సవం కూడా జరగబోతోంది.

అధ్యక్షా, గత ప్రభుత్వం చేసిన కార్యక్రమంవల్ల ఎంతో సమయం, డబ్బు వృథా అవుతోంది. తేది, సమయం లేకుండా Law of Contract వర్తిస్తుందా? వారు ఇచ్చిన బిల్లులో ఒక్క దానిలో కూడా item-wise ఉండదు. ప్రతి బిల్లు institute-wise ఉంది. సీమెన్స్ సంస్థ అగ్రిమెంట్ లేదని చెబుతోంది. సీమెన్స్ సంస్థతో అగ్రిమెంట్ లేనపుడు ఈ స్కీము ఎలా ఉంటుంది? ₹371కోట్లు దొంగ అగ్రిమెంట్ మీద చెల్లిస్తారా? ప్రభుత్వ నిబంధనలన్నీ పూర్తిగా violate చేశారు. మాకు, అగ్రిమెంట్‌కు సంబంధం లేదని, 90శాతం గ్రాంటు కూడా లేదని సీమెన్స్ సంస్థనే చెబుతోంది. మేజిస్ట్రేట్ ముందుకు వెళ్లి 164 స్టేట్‌మెంట్ గురించి చెబుతారు. అసలు డబ్బులు ఎవరి వద్దకు పోయాయి? Total money trail established. పార్థసాని, శ్రీనివాస్ మొదలైన లిస్టు అంతా చదివాను. డబ్బు ఎవరి వద్దకు పోయిందో అర్థమైంది కదా! ప్రతి ఒక్కటి కోఆర్డినేట్ చేసిన మనిషి గత 30ఏళ్ల నుంచి ఆ ఇంట్లోనే ఉన్నాడు. ముఖ్యమంత్రి గారు ఆదేశాలివ్వకుండా ఇవన్నీ జరుగుతాయా? స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ క్రియేట్ చేయడం, అధికారులను నియమించడం ఇవన్నీ ఎలా జరుగుతాయి? 164 స్టేట్‌మెంట్‌లో సుమన్‌బోస్, వికాస్ ఖన్వేల్కర్ మొదలైన వారందరినీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అరెస్ట్ చేసింది. నోట్ ఫైల్స్ ఎలా పోతాయి? స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డబ్బులన్నీ పోతున్నాయని పుణె నుంచి మన మంచి కోరే వారు విజిల్ బ్లోయింగ్ ఇస్తే, వారు ఇక్కడున్న నోట్‌ఫైల్స్ మాయం చేశారు.

అధ్యక్షా, ప్రతిపక్షానికి సంబంధించిన మీడియా సుమన్‌బోస్ దేశానికి నేత అయినట్లు పేపర్‌లో సగానికి పైగా పేజీలో ప్రచురించింది. ఆయన కూడా గతంలో అరెస్ట్ అయిన ఒక దొంగ. ఆ దొంగ ఈ దొంగకు justification. ఇద్దరూ తోడు దొంగలు. ఒక దొంగ మరో దొంగకు సర్టిఫికెట్. ఇంత కవరేజ్ ఎవరికీ ఇచ్చి ఉండరు.

అధ్యక్షా, ఏసీబీ కోర్టు 10గంటలపాటు విచారించిన తర్వాత ఫైనల్‌గా జుడీషియల్ రిమాండ్ ఇచ్చింది. వారు గౌరవించకుండా మనం న్యాయస్థానాలను గౌరవించాలని మనకు నీతిసూక్తులు చెబుతారు. ఇప్పుడే అందిన సమాచారం, చంద్రబాబు నాయుడు గారు వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు నేడు డిస్మిస్ చేసింది.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, న్యాయస్థానంలో ఉన్న ట్రయల్ కోర్టు జడ్జి గారి గురించి కూడా బయట వారు మాట్లాడతారు. వారు చేసిన పని ఏమిటంటే, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వలేదు, స్కిల్లింగ్ చేయలేదు, కేవలం ఐదు రోజులు డెమో కోర్సులు మాత్రమే ఇచ్చారు.

మ.02:20

చివరకు వీళ్లు చేసేదేమంటే విద్యార్థులకు పాఠాలు చెప్పలేదు, స్కిల్స్ నేర్పించలేదు. ఇవన్నీ చూసిన తరవాత నాకొకటి గుర్తుకు వస్తుంది.

న్యూదిల్లీ నుండి వచ్చి నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ఎవరో ఒకాయన దిగుతారంట. రాయల్ హోటల్‌కు వెళ్లాలని ఒక ఆటో డ్రైవర్‌ను అడుగుతారంట, రాయల్ హోటల్‌కు తీసుకువెళతానని ఎక్కించుకుని ఎక్కడెక్కడో ఒక గంట సేపు తిప్పుకుని వచ్చి రాయల్ హోటల్ ముందు దించుతారట. ఆటో దిగిన వ్యక్తి హోటల్‌లోకి వెళ్లి రూమ్ తీసుకుని స్నానం చేసిన తరవాత రూమ్ కిటికీలో నుండి చూస్తుంటే నాంపల్లి రైల్వే స్టేషన్ కనిపిస్తోందట. నాకు తెలిసి వాళ్ళు చేసిన పని కూడా ఇదే విధంగా ఉంది. చట్టం తన పని తాను చేస్తుంది. దీనికి సంబంధించి నాలుగైదు సంవత్సరాలుగా డిపార్టుమెంట్ చేసిన ఇన్వెస్టిగేషన్‌ను అభినందించాల్సిందిపోయి బురద చల్లడం మంచిది కాదు. మనందరం చట్టాన్ని గౌరవించాలి, చట్టం తనపని తాను చేస్తుంది. బాధ్యత గలిగిన పోస్ట్‌లో ఉండి పనిచేస్తున్నప్పుడు ఒక ప్రక్క ప్రజాధనాన్ని జాగ్రత్తగా ఉంచాలి, మరొక ప్రక్క రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకోవాలి. పది రూపాయల ఆదాయం కోసం ఇంత మంది భవిష్యత్తును పాడు చేయడం చాలా తప్పని నేను మనవి చేసుకుంటున్నాను.

ఇవన్నీ వాస్తవాలు. వాళ్లేదో చెబుతున్నారు, సుమన్‌బోస్‌తో అర పేజీ ప్రకటనలు ఇప్పిస్తున్నారు అవన్నీ తప్పు. వాస్తవాలు కాబట్టే ఈరోజు చంద్రబాబునాయుడుగారు వేసిన క్వాష్ పిటిషన్ న్యాయస్థానం త్రోసిపుచ్చిందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. అధ్యక్షా, there rests my case.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः మినిస్టర్ గారూ, మనిషికి ఆశ ఎక్కువ, కాలానికి క్లారిటీ ఎక్కువ. ఎవరికి ఎంత ఇవ్వాలో అంతే ఇస్తుందనే కొటేషన్ ఈ మధ్యనే నేను చదివాను. ఎవరెన్ని అనుకున్నా వాస్తవాలు ఎక్కడికీ పోవు కదా!

Now, the House is adjourned to meet again at 09.00 AM on Monday, 25th September, 2023.

(The House then adjourned at 2.22 PM to meet again at 09.00 AM, on Monday the 25th September, 2023)

***

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”